




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



సంపుటి : 24 | సంచిక : 86 | ది.31-5-2025 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# రండి.. పరీక్షించండి.. ఆ తర్వాతే పెట్టుబడులు పెట్టండి..

## ఢిల్లీ సీఐఐ వార్షిక సదస్సులో పారిశ్రామిక వేత్తలకు సీఎం చంద్రబాబు ఆహ్వానం

**● రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించిన ఏపీ సీఎం ● అమరావతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపు ● 2026 జనవరికి అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ సిద్ధమని ప్రకటన ● ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఉత్పత్తుల తయారీకి పారిశ్రామిక వేత్తలు సిద్ధం కావాలన్న చంద్రబాబు ● సీఎం సమాధానాలపై పారిశ్రామిక వేత్తల హర్షం.. స్టాండింగ్ ఓవేషన్ తో గౌరవించిన సీఐఐ ప్లీనరీ.**

**ఢిల్లీ,మే 30 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఢిల్లీ వేదికగా జరిగిన సీఐఐ వార్షిక సదస్సులో పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఆర్థికాభివృద్ధి - సుస్థిరత - ఆంధ్రప్రదేశ్ బ్లూప్రింట్ అనే అంశంపై సీఐఐ స్పెషల్ ప్లీనరీ సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఇదే సందర్భంలో పారిశ్రామికవేత్తలు అడిగిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు. రాష్ట్రంలో ఉన్న పెట్టుబడులకు ఉన్న అవకాశాలు.. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు.. రూపొందించిన విధానాలను సీఎం వివరించారు. స్వర్ణాంధ్ర విజన్ -2047లో పారిశ్రామిక భాగస్వామ్యాన్ని కోరుతున్నట్టు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "ప్రస్తుతం సీబీఎన్ అనే బ్రాండ్ ద్వారా ఏపీకి పెట్టుబడులు ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాం. క్రెడిబిలిటి అనేది రాత్రికి రాత్రి వచ్చేది కాదు. ఏపీకి రండి.. పరీక్షించండి.. ఆ తర్వాతే పెట్టుబడులు పెట్టండి. 2026 దేశంలోనే మొదటి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ అమరావతిలో ఏర్పాటు అవుతుంది. దీన్ని పారిశ్రామికవేత్తలు వినియోగించుకోవాలి. క్వాంటం కంప్యూటింగ్ విస్తృతం అవుతోంది. డ్రోన్స్, ఐఓటీ, సెన్సార్లు ఇలా వివిధ రకాల సాంకేతికతతో రియల్ టైమ్ డేటా అందుబాటులోకి వస్తోంది. ప్రస్తుతం ఈ రంగాల్లో పెట్టుబడిదారులు అవసరం. భవిష్యత్తులో ఈ రంగానికి మంచి డిమాండ్ ఉంది. దీనికి అమరావతి కేంద్రం కానుంది. టీసీఎస్,ఐబీఎం,ఎల్ అండ్ టీ సంస్థలు సంయుక్తంగా అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాయి. ఇప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నదే మా నినాదం. బీపీసీఎల్ రిఫైనరీ రామాయపట్నం వద్ద వస్తోంది. డేటా సెంటర్ , అనలటిక్స్ తో కూడిన క్యాంపస్ విశాఖలో ఏర్పాటు చేయాలని గూగుల్ ను ఆహ్వానించాం. పారిశ్రామిక వేత్తలు ఎవరు వచ్చినా వారికి ఎర్రతివాచీతో ఆహ్వానం పలుకుతాం. ధరఖాస్తు పెట్టినప్పటి నుంచి భూ కేటాయింపు, ఇతర అనుమతులివ్వటం మా బాధ్యత. రికార్డు టైములోనే అన్ని క్లియరెన్సులు ఇస్తామని మీకు హామీ ఇస్తున్నాం. ఏపీలో ఇప్పుడు సౌర,పవన,పంప్డ్ ఎనర్జీ లాంటి గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి కేంద్రంగా మారుతోంది. పది లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ఈ రంగాల్లో వస్తున్నాయి. రాయలసీమలో కొత్తగా హైటెక్ ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నాం. ఐదు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తెచ్చేలా లక్ష్యంగా పెట్టుకున్నాం. అమరావతిలో ఫ్యూచర్ లీడర్లను తయారు చేయడం కోసం గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్ ను అమరావతిలో ఏర్పాటు చేస్తున్నాం." అని చంద్రబాబు పారిశ్రామిక వేత్తలకు వివరించారు.







**నాడు.. నేడు ఆంధ్రప్రదేశ్ ప్రమోట్ చేయడమే నా అజెండా..** ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఏపీని ప్రమోట్ చేసిన విషయాలను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. "దావోస్ లాంటి చోట్లకు వెళ్తే ఓట్లు రావు కొందరు చెప్పారు. ఉమ్మడి ఏపీకి పెట్టుబడులు తేవాలనే లక్ష్యంతో ఓట్ల గురించి పట్టించుకోకుండా నేను ధైర్యం చేసి వెళ్లాను. 1995 నుంచి నిరంతరం దావోస్ లో ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరు అవుతునే ఉన్నా. ప్రజా జీవితంలో ఉన్న వారు ప్రజల సంపద పెంచడానికి చూడాలి. సంపద పెరిగితేనే ప్రజలకు తిరిగి ఇవ్వగలం, సంపద సృష్టిస్తేనే సంక్షేమ పథకాలు అమలు చేయగలం. నాడు హైదరాబాదులో సీఐఐ సహకారంతో ఓ గ్రీన్ బిల్డింగ్ ను నిర్మించగలిగాం. సీఐఐ భాగస్వామ్యంతో పెట్టుబడుల సదస్సులు చాలా సార్లు నిర్వహించగలిగాం. హైదరాబాద్ ఇప్పుడు అగ్రస్థానంలో ఉంది. దేశంలోనే అత్యంత ఎక్కువ తలసరి ఆదాయంగా ఉన్న నగరంగా ఉంది ఆదాయం సమకూరుస్తోంది. నేను పరిశ్రమల్ని ప్రోత్సహించే వ్యక్తిని సీఐఐ నుంచి ఒక పరిశ్రమ-పెట్టుబడి వచ్చినా మాకు మంచిదే. 1991లో మనం ఆర్థిక సంస్కరణలు మొదలు పెట్టాం. ఆ సమయంలో తప్పనిసరిగా కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చింది. ఈ విషయంలో అప్పటి ప్రధాని పీవీ నర్సింహారావును కూడా నేను అభినందిస్తాను. 1990 తర్వాత సమాచార విప్లవం, ఇంటర్నెట్ విప్లవం మొదలైంది. ఏపీలో నాడు తీసుకున్న సంస్కరణల వల్ల ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా ఐటీ నిపుణుల్లో 30 శాతం మంది తెలుగువారే కనిపిస్తారు. సాంకేతికతను అందిపుచ్చుకున్న తెలుగు ప్రజలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించారు. ఇది నేను అరెస్టైన సమయంలో 80 దేశాల్లో పని చేసే ఐటీ ఉద్యోగులు వీధుల్లోకి వచ్చారు. అప్పుడే తెలుగువారు ఇన్ని దేశాల్లో పని చేస్తున్నారని ప్రపంచానికి తెలిసింది. ఇప్పుడూ అదే పని ఉన్నా.. విభజన ఆంధ్రప్రదేశ్ ను ప్రమోట్ చేస్తున్నా. హైదరాబాదును అభివృద్ధి చేసిన నాకు ఇప్పుడు అమరావతి రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం వచ్చింది. ఓ గ్లోబల్ గ్రీన్ సిటిగా అమరావతిని నిర్మిస్తున్నాం. ఇందులో పరిశ్రమలు భాగస్వామ్యం కావాలని కోరుతున్నాం. వచ్చే 22 ఏళ్లకు ఇప్పుడే ప్రణాళికలు చేస్తున్నాం. 15 శాతం వృద్ధి రేటు సాధించటమే మా లక్ష్యం. మిడిల్ ఇన్ కమ్ గ్రూప్ కు మాత్రమే పరిమితం కాకూడదు. తలసరి ఆదాయాన్ని రూ.55 లక్షలకు చేర్చాలన్నదే మా విజన్. ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు రూపొందించాం.

**ప్రపంచంలో అగ్రభాగాన భారత్..** ప్రపంచంలో భారత్ ను ఆర్థిక శక్తిగా ఎదిగేలా ప్రధాని మోడీ చేసిన కృషిని.. తీసుకుంటున్న చర్యలను ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు వివరించారు. "భారత్ కు చెందిన పారిశ్రామికవేత్తలే ప్రపంచం మొత్తానికి సాంకేతిక సేవలు అందిస్తారనటంలో సందేహం లేదు. మన దేశానికి ప్రధానిగా నరేంద్ర మోదీ ఉండడం అత్యంత సానుకూలమైన అంశం. ప్రస్తుతం 4 అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉంది. మరికొన్నేళ్లలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంటాం. అప్పుడు మనకు పోటీయే ఉండదు. పాలనలో అత్యుత్తమమైన విధానాలు అవసరం అవుతాయి. మంచి విధానాలు ఉంటే భారత్ ను ఎవరూ చేరుకోలేరు. చైనా, అమెరికా లాంటి దేశాలు పోటీగా ఉన్నాయి. ప్రస్తుతం ఉత్పత్తుల నాణ్యతపై మనం ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సి ఉంది. ప్రపంచస్థాయి ప్రమాణాలతో మన పరిశ్రమలు, ఐటీ ఉత్పత్తులు ఉంటేనే మనం రాణించగలం. గతంలో ఐటీని విస్తృతంగా ప్రోత్సహించాను. కేవలం బీపీఓ రంగానికే పరిమితం కాకుండా ఐటీ ఉత్పత్తులపై దృష్టి పెట్టి ప్రపంచానికి అందించాం. ప్రస్తుతం ఐటీ లేదా, ఇతర మాన్యుఫాక్చరింగ్ ఉత్పత్తుల విషయంలో ప్రపంచ శ్రేణి ప్రమాణాలను అందుకోవటంలో కొంత వెనుకపడి ఉన్నాం. దీన్ని అధిగమిస్తే మనల్ని ఎవరూ అందుకోలేరు. గతంలో ఎంట్రప్రెన్యూర్స్ అంటే ఆంధ్రాప్రెన్యూర్స్ అనే పేరుంది. ఇప్పుడు భారత్ ప్రజలంటేనే ఎంట్రప్రెన్యూర్ అనే పేరు వచ్చింది.సాంకేతికత పెరిగి వర్చువల్ గా పనిచేసే సంస్కృతికి అలవాటు పడుతున్నాం. గంటల ప్రాతిపదికన కూడా ఆదాయం వచ్చేలా ఉపాధి అవకాశాలు పెరిగాయి. సంపద సృష్టిలో స్టార్టప్ కంపెనీలు కీలకం. దీనికి అనుగుణంగా ఏపీలో విధానాలను రూపొందిస్తున్నాం.భారత్ కు ప్రస్తుతం అత్యుత్తమ సమయం - మోదీ లాంటి మంచి దార్శనిక నేత కూడా మనకున్నారు. రోటీన్ బిజినెస్ లు వద్దు.. థింక్ గ్లోబల్లీ, యాక్ట్ గ్లోబల్లీ, బిజినెస్ గ్లోబల్లీ అనేది మన విధానం కావాలని ఆకాంక్షిస్తున్నా.

**వివిధ ప్రశ్నలకు సమాధానమిస్తూ...** సీఐఐ వార్షిక ప్లీనరీలో ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు.. జాతీయ స్థాయిలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఏపీలో ఏమేం చర్యలు తీసుకొంటున్నారన్న ప్రశ్నలకు సీఎం చంద్రబాబు సమాధానమిస్తూ.. "మనకు నైపుణ్యం ఉన్న మానవ వనరులు చాలా అవసరం ఉంది. దీనికి అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు అవసరం అవుతాయి. నైపుణ్యాభివృద్ధి కోసం ఏపీలోనూ కొన్ని ఉత్తమ విద్య సంస్థలు వస్తున్నాయి. బిల్ గేట్స్ ఫౌండేషన్ తోనూ ఆరోగ్యం, వ్యవసాయం లాంటి అంశాలపై పనిచేస్తున్నాం. సాంకేతికత ఉంటేనే సరిపోదు దాన్ని క్షేత్రస్థాయిలో అమలు పరిస్తేనే ఫలితాలు వస్తాయన్నది నా విశ్వాసం. అందుకే ఏపీలో అత్యుత్తమ విధానాలను అనుసరిస్తున్నాం, ఏపీలో ఫలితాలు వస్తే దేశమంతా దాన్ని అనుసరించవచ్చు. టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ లాంటి వారి నుంచి ఆలోచనల్ని తీసుకుని నైపుణ్యాభివృద్ధి చేస్తున్నాం. పోలవరం ప్రాజెక్టు ను ఏపీలో నిర్మిస్తున్నాం, సముద్రంలోకి వృధాగా పోయే 2 వేల టీఎంసీల నీటి నుంచి 200 టీఎంసీల నీటిని సద్వినియోగం చేసుకునేలా ప్రాజెక్టు నిర్మిస్తున్నాం. ఇది పూర్తి అయితే రాష్ట్ర సస్యశ్యామలం కావడంతో పాటు.. సంపద అందరికీ అందుతుంది. వంశధార నుంచి పెన్నా వరకూ నదుల్ని కూడా అనుసంధానించాలన్నది మా ప్రయత్నం. అలాగే సర్క్యులర్ ఎకానమీ దిశగానూ ఏపీలో ప్రణాళికలు చేపడుతున్నాం. స్వచ్ఛభారత్, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల ద్వారా సుస్థిర ఆర్థిక వ్యవస్థను సాధించాలన్నది మా ప్రయత్నం.ఏపీ ఇప్పటికీ వ్యవసాయ ఆధారిత రాష్ట్రమే జీఎస్డీపీలో 35 శాతం వ్యవసాయం ద్వారానే వస్తోంది. అరకు కాఫీ ఇప్పుడు గ్లోబల్ బ్రాండ్ గా ఉంది . ఈ తరహా ఉత్పత్తులు ఉపాధిని సంపదను సృష్టిస్తాయి.

## రాష్ట్రం లో ఇప్పటికే పలు చోట్ల కోవిడ్ కేసులు

**- ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్. షేక్ అబ్దుల్ అజీజ్**



**విజయవాడ, మే 30 (వార్తాప్రభ) :** గత కొన్ని రోజులుగా రాష్ట్రంలోని పలు చోట్ల కోవిడ్ కేసులు నమోదయ్యాయని, రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ వక్ఫ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ సూచించారు. రాష్ట్రంలో కోవిడ్ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ రాష్ట్ర ప్రజలకు పలు సూచనలు చేస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. కేసులు తక్కువగానే ఉన్నా అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమని, ముందస్తు జాగ్రత్తలతో మన కుటుంబాలను సమాజాన్ని రక్షించవచ్చు అని తెలిపారు. మనం తీసుకునే చిన్న జాగ్రత్తలు పెద్ద ప్రమాదం నుంచి రక్షిస్తాయని తెలిపారు. ప్రత్యేకంగా గర్భిణీలు, చిన్నపిల్లలు మధుమేహం, ఊపిరితిత్తుల హృదయ సంబంధిత వ్యాధులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మాస్క్ ధరించాలని, చేతులను తరచూ సబ్బుతో కడగాలని, ఎల్లప్పుడూ హ్యాండ్ శానిటైజర్ కలిగి ఉండాలని, దగ్గు జలుబు జ్వరం శ్వాస సంబంధిత ఇబ్బందులు కనిపిస్తే ఆలస్యం చేయకుండా కోవిడ్ పరీక్ష చేయించుకోవాలని కోరారు.

## విశాఖలో 5లక్షల మందితో యోగాసనాలు

### గిన్నిస్ రికార్డు సాధించడమే లక్ష్యం::సిఎస్



**అమరావతి,మే 30 (వార్తాప్రభ) :** జూన్ 21న విశాఖపట్నంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడి సమక్షంలో నిర్వహించే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో కనీసం 5లక్షల మంది ద్వారా యోగాసనాలు వేయించడం ద్వారా సమీప భవిష్యత్తులో ఎవరూ ఆ రికార్డును అధికమించని విధంగా గిన్నిస్ రికార్డును సాధించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పేర్కొన్నారు.శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో యోగాంధ్ర-2025పై ఆయన పలు శాఖల కార్యదర్శులతో 11వ అంతర్జాతీయ యోగా ఏర్పాట్లపై సమీక్షించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో కనీసం 2కోట్ల మంది అంతర్జాతీయ యోగా కార్యక్రమంలో పాల్గొనే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.ముఖ్యంగా విశాఖపట్నం రామకృష్ణా బీచ్ నుండి భీమిలి వరకూ సుమారు 26 కిలోమీటర్ల పొడవున నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో కనీసం 5లక్షల మంది పాల్గొని ప్రపంచ గిన్నిస్ రికార్డును సాధించి సమీప భవిత్తులో ఏవరూ ఆరికార్డును అధికమించని రీతిలో విస్తృత ఏర్పాట్లు చేయాలని పలు శాఖల కార్యదర్శులకు సిఎస్ స్పష్టం చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల నిర్వహణపై జూన్ 3వ తేదీన మంత్రుల బృందం సమావేశమై ఏర్పాట్లను సమీక్షించనున్నందున వివిధ టాస్క్ లు కేటాయించిన అధికారులు,కార్యదర్శులు 2వ తేదికి ప్రాధమిక నివేదికలు సమర్పించాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు.అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పర్యవేక్షణకు రాష్ట్ర స్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యం.టి.కృష్ణ బాబును నోడలు అధికారిగా నియమించగా ఆయన జూన్ 16వ తేదీ నుండి విశాఖ కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రం నుండి పూర్తిగా పనిచేస్తారని అన్నారు.జిల్లాకు ఒక నోడలు అధికారని నియమించి రాష్ట్ర వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు విజయవంతంగా జరిగేలా కలక్టర్లు చూడాలని ఆదేశించారు.ప్రధాన ఈవెంట్ విశాఖపట్నంలో జరగనున్ననేపథ్యంలో విశాఖను సర్వాంగ సుందరంగా తీర్దిదిద్దాలని జిల్లా కలక్టర్ సహా పలు శాఖల అధికారులను సిఎస్ ఆదేశించారు.విశాఖ నగరంతోపాటు విశాఖ సమీప జిల్లాలైన అనకాపల్లి,ఎఎస్ఆర్,విజయ నగరం,శ్రీకాకుళం జిల్లాల నుండి ప్రజలు అధిక సంఖ్యలోను,మిగతా జిల్లాల నుండి వివిధ వర్గాల ప్రజలు పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని కలక్టర్లకు సూచించారు.ప్రజల తరలింపు వారి భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం తోపాటు పార్కింగ్ తదితర అంశాలల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించి ఇప్పటికే పలువురు ఉన్నతాధికారులకు పనులు కేటాయిస్తూ జిఓ జారీ చేయడం జరిగిందని ఆప్రకారం పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ రాష్ట్ర నోడలు అధికారి వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యం.టి.కృష్ణ బాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ యోగా దినోత్సవం నిర్వహణకు సంబంధించి వివిధ అధికారులకు కేటాయించిన విధులను వివరిస్తూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సంబంధించి ఇప్పటికే ప్రత్యేక వెబ్ పోర్టల్ ను ప్రారంభించగా పెద్దఎత్తున రిజిస్ట్రేషన్లు కూడా జరుగుతున్నాయని వివరించారు.రాష్ట్ర వ్యాప్తంగా వరసగా మూడు రోజులు పాటు యోగా కార్యక్రమంలో పాల్గొన్నవారి వివరాలను మదింపు చేసి సుమారు 20 లక్షల మందికి యోగా పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.విశాఖలో జరిగే ప్రధాన ఈవెంట్ కు ప్రతి 500 మీటర్లకు ఒక ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు.అలాగే 150 మీటర్ల దూరానికి ఒక డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు.కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ 5లక్షలకు పైగా టి.షర్టులు,యోగా మాట్ లను సమకూర్చనుండగా మిగతా అవసరమైన వాటిని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచే ఏర్పాట్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

## ఏపీలోని ప్రైవేట్ స్కూళ్ల గుర్తింపు గడువు పదేళ్లకు పెంపు




**అమరావతి,మే 30 (వార్తాప్రభ) :** ఏపీ రాష్ట్రంలోని ప్రైవేట్ స్కూళ్ల గుర్తింపు గడువును పదేళ్లకు (గతంలో 8 ఏళ్లు) పెంచుతూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించలేదని ఏటా ఏప్రిల్ నెలాఖరుకల్లా విద్యా సంస్థలు అఫిడవిట్ ను విద్యాశాఖకు సమర్పించాలని ఆదేశించింది. లేదంటే వెంటనే ఆ పాఠశాలల గుర్తింపును రద్దు చేస్తామని పేర్కొంది. కాగా ప్రైవేట్ స్కూళ్ల గుర్తింపును పదేళ్లకు పెంచుతామని గతంలో లోకేశ్ హామీ ఇవ్వగా ఇప్పుడు ఆ హామీను నెరవేర్చారు.







# పెడన లోని ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థి కిట్లు పంపిణీ ప్రారంభం



**పెడన,మే 30 (వార్తాప్రభ) :** సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్ల పంపిణీ లో భాగంగా పాఠశాలలో పున ప్రారంభమయ్యే నాటికి ప్రతి విద్యార్థికి పాఠ్య పుస్తకాలు అందించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం స్థానిక బట్ట జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గల మండల స్టాక్ నుండి ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేసినట్లు ఎం ఇ వో 2 వై వి హరనాథ్ తెలిపారు. పెడన మండలంలో రాబోవు విద్యా సంవత్సరం కి గానూ దాదాపు 3,592 మంది ఒకటి నుంచి 10వ తరగతి విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను లబ్ధి పొందనున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉచిత పాఠ్య పుస్తకాలు – 15008 ఇంగ్లీష్ మీడియం 2920 తెలుగు మీడియం 662 ఉర్దూ మీడియం మొత్తం 18590 పుస్తకాలు విద్యార్థులకు అందించనున్నారు.

**తగ్గనున్న మోత బరువు..** ప్రభుత్వం స్కూల్ విద్యార్థులకు బ్యాగులు బరువు నుండి మాత్రం విముక్తి కల్పించనుంది. జూన్ 12 నుంచి ప్రారంభమయ్యే కొత్త విద్యా సంవత్సరంలోని విద్యార్థుల పుస్తకాల బరువు తగ్గనుంది. ఇందులో భాగంగా పాఠ్య పుస్తకాల్లో మార్పులు చేసి కొన్ని సబ్జెక్టులను కలిపి ఒకే పుస్తకంగా ముద్రించారు. ఈ నిర్ణయంతో విద్యార్థులు బరువులు మోసే సంచి – పుస్తకాల సంఖ్య తగ్గుతుందనీ అంటున్నారు. అంతేకాదు నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీలో భాగంగా బుక్స్, యూనిఫామ్ షూస్ బ్యాగ్ అన్ని కలిపి కిట్ రూపంలో ఉచితంగా అందించనున్నారు. పెడన మండలం విషయాలకు వస్తే 3,592 బ్యాగులు 2310 బెల్ట్ లు 22 వేల నోటు పుస్తకాలు 3769 షూస్ 3592 యూనిఫామ్ లు విద్యార్థులు ఒకటి నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ప్రస్తుతం పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు డిక్షనరీ లు బెల్టు లు వరకు పంపిణీ చేస్తున్నామని మిగిలిన యూనిఫాం బ్యాగ్ లు షూస్ రాగానే పాఠశాల పునః ప్రారంభం లోపు అందిస్తామన్నారు .

# టిడిపి కౌన్సిలర్ కు గన్ మెన్ ఏర్పాటు..



**తిరువూరు,మే 30 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వచ్చే జూన్ నెల 2 వ తేదీన నిర్వహించబోతున్న తిరువూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు కౌన్సిలర్లకు ప్రత్యేక భద్రత ఏర్పాటులో భాగంగా స్పెషల్ సెక్యూరిటీ వింగ్ నుండి 8 వ వార్డ్ కౌన్సిలర్ నాళ్ల సురేంద్ర కు ఈ రోజు గన్ మెన్ ను ఏర్పాటు చేశారు.

# విత్తన షాపుల తనిఖీ



**తిరువూరు,మే 30 (వార్తాప్రభ) :** తిరువూరు టౌన్ లోని విత్తన షాపులను సహాయ వ్యవసాయ సంచాలకులు జి. కెనడి, మండల వ్యవసాయ అధికారి పి పద్మ తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, బిల్లు పుస్తకాలు వెరిఫై చేసి, ప్రతి రోజు స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డు లో విత్తన నిల్వ, అమ్మకపు ధర అప్డేట్ చేయాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు బిల్లుపై తప్పనిసరిగా పంట పేరు, రకం, విత్తన తరగతి, లాట్ నంబర్ అమ్మకపు ధర వివరాలు నమోదు చేసి రైతు సంతకం చేయించుకుని ఇవ్వాలని సూచించారు. గరిష్ట చిల్లర ధరకు మించి విక్రయాలు జరిపినట్లయితే సదరు డీలర్లపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. రైతులందరూ విత్తనాలు కొనుగోలు చేసేటపుడు తప్పనిసరిగా బిల్లు తీసుకుని మాత్రమే కొనుగోలు చేయాలని, అలాగే బిల్లును సీజన్ పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలి అని తెలియచేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా




**తిరువూరు,మే 30 (వార్తాప్రభ) :** తిరువూరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (APSSDC), జిల్లా ఉపాధి కల్పన శాఖ, డి ఆర్ డి ఎ – సీడాప్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తిరువూరు సంయుక్త అధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ది.30.05.2025 శుక్రవారం నాడు తిరువూరు లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు "జాబ్ మేళా" నిర్వహించినట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి బ్రహ్మం మరియు తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. M సుశీలరావు మరియు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సంయుక్తంగా తెలియజేసారు. జిల్లా ఉపాధి కల్పన అధికారి YS బ్రహ్మం మాట్లాడుతూ అధిక సంఖ్యలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సుశీలరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి మాట్లాడుతూ, ఉద్యోగం చిన్నదా, పెద్దదా అన్న అపోహను యువత పెట్టుకోవద్దని, ఉద్యోగం చేసుకుంటూ వెళ్తే అదే ఆ వ్యక్తులను ఉన్నత స్థితికి తీసుకెళ్తుంది అని తెలిపారు.

# అంబరాన్ని అంటుతున్న శ్రీ విజయ అమలేశ్వరి అమ్మవారి సంబరాలు





**పెదన,మే 30 (వార్తాప్రభ) :** దావోజీ పాలెం గ్రామంలో 11 సంవత్సరాలకు ఒకసారి 11 రోజులపాటు జరిగే శ్రీ విజయ అమలేశ్వరి దేవి అమ్మవారి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. ప్రతిరోజు సంబరాలు నిర్వహణతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు. ఈనెల 22వ తేదీన ప్రారంభమైన ఈ మహోత్సవాలు జూన్ 1తో ముగియనున్నాయి. అంతేకాక వారి ఇలవేల్పు శ్రీ విజయ అమలేశ్వరి అమ్మవారు. దేశ విదేశాలలో ఉన్న వారు కూడా ఈ 11 రోజులు గ్రామంలోనే ఉంటున్నారు. పుట్ట ప్రవేశం గజాలల కొలువు జాగరణ అనంతరం శుక్రవారం నాడు అమ్మవారు గ్రామ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని ఊరేగించి మహా నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అంకెం వారి ఆడపడుచులు కోడళ్లతో పాటు గ్రామంలోని ఇతర మహిళలు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు శ్రీ విజయ అమలేశ్వరీ దేవి ఫ్యామిలీ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయవాడ చైతన్య కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అంకెం శ్రీనివాస్ నిర్వహిస్తున్నారు.

# ఎన్‌జీవో నేత విద్యాసాగర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తరలిరండి

## - ఈ నెల 31న విజయవాడ శేషసాయి కళ్యాణమండపంలో ప్రమాణ స్వీకారం

**విజయవాడ,మే 30 (వార్తాప్రభ) :** అత్యంత ప్రతిష్టాత్మకమైన ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎ.విద్యాసాగర్ ప్రమాణ స్వీకారం, పదవీ బాధ్యతలు స్వీకరించనున్న కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు భారీఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని విజయవాడ నగర అధ్యక్షుడు సి వి ఆర్ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా కేవీ శివారెడ్డి పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ఈ నెల 31న జరగనున్న రాష్ట్ర సంఘ కార్యవర్గ సమావేశంలో కోఆప్షన్ పద్ధతిన ఎ.విద్యాసాగర్‌ను అధ్యక్షునిగా ఎన్నుకోవడం దాదాపు ఖరారైందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని జిల్లాల కార్యవర్గాలు విద్యాసాగర్‌ను అధ్యక్షునిగా ఎన్నుకోవాలని ఏకగ్రీవ తీర్మానాలు చేసి రాష్ట్ర సంఘానికి పంపడం జరిగిందన్నారు. దరిమిలా ఈ నెల 31వ తేదీ ఉదయం విద్యాసాగర్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నిక కానున్నారని తెలిపారు. మధ్యాహ్నం 12.30 గంటలకు విజయవాడ గాంధీనగర్ ఏపీ ఎన్‌జీవో హోమ్ నుంచి భారీ సంఖ్యలో బైక్, కార్ ర్యాలీతో ఊరేగింపుగా బయలుదేరి శేషసాయి కళ్యాణమండపానికి చేరుకుంటారు. అనంతరం కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన సభా కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షునిగా సాయంత్రం 5.00 గంటలకు ప్రమాణ స్వీకారం చేసి... పదవి బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు. దాదాపు మూడు దశాబ్దాలకు పైగా ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్‌లో వివిధ హోదాల్లో సేవలందించి ఉద్యోగుల సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసి పరిష్కరించడంలో తనదైన ముద్ర వేసుకొని ఉద్యోగుల మన్ననలు పొందారని, విద్యాసాగర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తరలివచ్చి విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు సి. వి. ఆర్. ప్రసాద్ పిలుపునిచ్చారు.

# యువ అథ్లెట్లను ప్రోత్సహించడానికి డాబర్ గ్లూకోజ్ 'ఎనర్జైజ్ ఇండియా' ప్రచారం




**విజయవాడ, మే 30 (వార్తాప్రభ) :** హౌస్ ఆఫ్ డాబర్ నుండి ప్రముఖ ఇన్‌స్టంట్ ఎనర్జీ డ్రింక్ అయిన డాబర్ గ్లూకోజ్, యువ క్రీడా ప్రతిభను ప్రోత్సహించడానికి మరియు భారతదేశం అంతటా ఉన్న ప్రధాన క్రీడా అకాడమీలలోని యువ అథ్లెట్లలో శక్తి మరియు స్టామినా యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి 'ఎనర్జైజ్ ఇండియా' అనే మెగా ప్రచారాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ప్రచారంలో భాగంగా, డాబర్ గ్లూకోజ్ విజయవాడలోని ఐజిఎంసి బాక్సింగ్ అకాడమీలో శక్తి మరియు స్టామినా నిర్వహణపై ప్రత్యేక అవగాహన సెషన్‌ను నిర్వహించింది. ఈ సెషన్ అథ్లెట్లు వారి పనితీరును ఆప్టిమైజ్ చేయడానికి మరియు వారి పూర్తి సామర్థ్యాన్ని సాధించడంలో సహాయపడటానికి విలువైన అంతర్దృష్టులు మరియు వ్యూహాలను అందించింది. ఈ అకాడమీకి చెందిన అగ్రశ్రేణి అథ్లెట్లు సుతాన్వి, సుశ్రుత & సూర్య ప్రణవ్‌లను కూడా డాబర్ సత్కరించింది. ఈ సందర్భంగా డాబర్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ హెడ్-హెల్త్ సప్లిమెంట్స్ అమిత్ గార్గ్ మాట్లాడుతూ "యువ అథ్లెట్లలో శక్తి మరియు సత్తువ యొక్క ప్రాముఖ్యతను ప్రోత్సహించడానికి మరియు వారి సంబంధిత క్రీడలలో రాణించడానికి అవసరమైన శక్తిని అందించడానికి మా 'ఎనర్జైజ్ ఇండియా' ప్రచారాన్ని ప్రారంభించడం మాకు సంతోషంగా ఉంది. ఒక బ్రాండ్‌గా, డాబర్ గ్లూకోజ్ అథ్లెట్లు, క్రీడా ఔత్సాహికులు మరియు చురుకైన జీవనశైలిని నడిపించే వ్యక్తులకు సరిగ్గా సరిపోతుంది. శారీరక కార్యకలాపాలలో నిమగ్నమైన వ్యక్తులకు అవసరమైన తక్షణ శక్తిని అందించడానికి ఈ ఉత్పత్తి రూపొందించబడిందన్నారు. స్పోర్ట్స్ పర్సన్, పి. ఇసాక్ కోచ్ నిర్వహించిన ఎనర్జీ సెషన్‌లు సరైన పనితీరును నిర్ధారించడానికి సరైన పోషకాహారం మరియు హైడ్రేషన్ యొక్క ప్రాముఖ్యత గురించి యువ అథ్లెట్లకు అవగాహన కల్పించడంపై దృష్టి సారించాయి. ఈ సెషన్‌లో ఏ అథ్లెట్‌కైనా కీలకమైన స్టామినా మరియు ఓర్పును మెరుగుపరచడానికి చిట్కాలు మరియు పద్ధతులు కూడా ఉన్నాయి. మా యువతలో ఆరోగ్యకరమైన మరియు చురుకైన జీవనశైలిని ప్రోత్సహించడానికి డాబర్ గ్లూకోజ్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్నారు. యువ అథ్లెట్లతో ఈ భాగస్వామ్యం ఈ లక్ష్యాన్ని సాధించడానికి మరో అడుగు ముందుకు వేస్తుందని దాని రిఫ్రెష్ రుచి మరియు తక్షణ శక్తి బూస్ట్‌తో, యువ అథ్లెట్లు శక్తివంతంగా ఉండటానికి మరియు వారి ఉత్తమ ప్రదర్శన ఇవ్వడానికి డాబర్ గ్లూకోజ్ సరైన ఎంపిక" అని గార్గ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ రంగంలో ప్రఖ్యాత వైద్యుడు, కోచ్‌లు, డాబర్ ఇండియా నుండి పి. ఇసాక్, బి. రాజా రమేష్ , దినేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలలో సాధారణ కాన్పులో కవల పిల్లలు



**నందిగామ,మే 30 (వార్తాప్రభ) :** స్థానిక ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో బుధవారం చందర్లపాడు మండలం కోనాయ పాలెం గ్రామానికి చెందిన కంభంపాటి భవాని భర్త కంభంపాటి కిషోర్ దంపతులకు ఒకే కాన్పు లో ఇద్దరు మగ కవల పిల్లలు సాధారణ జననం జరిగింది. ఈ సందర్భంగా ఏరియా వైద్యశాల ఛైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ మహానాయకుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్. పుట్టిన రోజున ఇద్దరు మగ కవల పిల్లలు సాధారణ జననం జరగడం ఎంతో సంతోషంగా ఉందని వీరు నిరుపేద కుటుంబానికి చెందిన వారని అయినా కూడా మా వైద్య బృందం ఎంతో చక్కగా వైద్య సేవలు అందించారని వైద్య బృందాన్ని అభినందిస్తున్నానని అన్నారు. గతంలో కూడా నేను చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇదే ఏరియా వైద్యశాలలో నిరుపేదల దంపతులకు సాదారణ జననంలో కవల పిల్లలు జన్మించటం, వారికి నేనే కొంత ఆర్థిక సహాయం చేశానని అన్నారు. తాను చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి గతం కన్నా మిన్నగా వైద్యశాలలో సాధారణమైన ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించే విషయంలో ఎన్నో మార్పులు చేర్పులు తీసుకురావడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ ఎన్టీఆర్ జయంతి రోజున మగ కవల పిల్లలు జన్మించటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ డాక్టర్. సత్యనారాయణ , సీనియర్ గైనకాలజిస్ట్ లు డాక్టర్. సీతారావమ్మ , డాక్టర్. మాధవి లత, డాక్టర్ శిరీష , హెడ్ నర్స్ సునీత, నర్సులు స్వప్న , జో త్స్న , తనూజ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భీమవరం ఎమ్ ఎల్ ఏ జన్మదిన వేడుకలు



**కృత్తివెన్ను,మే 30 (వార్తాప్రభ) :** రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్,భీమవరం శాసన సభ్యులు పులపర్తి రామాంజనేయులు జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్.వరు సకు సోదరుడైన రామాంజనే యులు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయన నిండు నూరేళ్ళు ఆయు ఆరోగ్యాలతో విలసిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

# రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు కార్యాలయంలో ప్రజా దర్బార్



**కాకినాడ,మే 30 (వార్తాప్రభ) :** రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆదేశాల మేరకు, కాకినాడలోని వారి కార్యాలయంలో కాకినాడ జిల్లా టీడీపీ నాయకులు 7వ ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ 7వ ప్రజా దర్బార్ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అరిగెల శ్రీనివాస్ (బున్ని ), ఆఫీస్ ఇంచార్జి మేకా లక్షమణ మూర్తి,అవసరాల హరి,చింతపల్లి అర్జున్,డిఆర్ యుసిసి మెంబర్ ముత్యాల అనిల్ కుమార్, బార్ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ బండి నరేంద్ర, యాళ్ల చక్రవర్తి,అడ్వకేట్ దుర్గాప్రసాద్,సిరియాలకొండబాబు, కాకినాడ టీడీపీ నాయకులు,కార్యకర్తలు క్యాంపు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో భారతీయ ప్రజా విజయోత్సవ పుష్కర మేళ




**మల్కాజ్ గిరి,మే 30 (వార్తాప్రభ) :** ఆపరేషన్ సింధూర కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి మల్కాజ్గిరి లోని లక్ష్మీ సాయి గార్డెన్ లో జరిగిన భారతీయ ప్రజా విజయోత్సవ పుష్కర మేళా కార్యక్రమం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా "శ్రీ లలితా సహస్ర నామ స్తోత్రం". "హనుమాన్ చాలీసా", "సౌందర్య లహరి" పారాయణం వివిధ రకాల సహస్రనామాలు మృతి చెందులతో జరిగాయి. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ దంపతులు హాజరై పూజలో పాల్గొన్నారు.

# కోడూరు అవుట్ పాల్స్ కు ఫైబర్ గేట్లు..! ఫలితం శూన్యం..?



**కోడూరు,మే 30 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం గ్రామ సమీపాన కృష్ణానది కరకట్టపై ఉన్న కోడూరు అవుట్ పాల్స్ స్లూయిస్ కు ఇరిగేషన్ అధికారులు తాత్కాలికంగా ఫైబర్ గేట్లు బిగించారని కానీ ఫలితం శూన్యమని స్థానిక రైతులు వాపోతున్నారు. రైతుల అభ్యర్థన మేరకు అవుట్ పాల్స్ కు ఫైబర్ గేట్లు బిగించడం సంతోషకరమని, కానీ ఆ గేట్లు బిగించిన తర్వాత కూడా యధావిధిగానే ఉప్పునీరు ఎగువకు ప్రవహించి పంట పొలాలను ముంచేస్తున్నారు. అవుట్ పాల్స్ బేస్మెంటును సరి చేయకుండా(గేట్ల వద్ద ఉన్న గొయ్యలను పూడ్చ కుండా) గేట్లు బిగించడంతో గేట్ల కింద నుంచి ఉప్పునీరు ప్రవహిస్తుందన్నారు. వెంటనే స్థానిక ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు స్పందించి అవుపాల్స్ గేట్ల కింద ఫ్లోరింగ్ కు మరమ్మతులు చేసి ఉప్పు నీరు ఎగువకు రాకుండా చర్యలు చేపట్టాలని కోరుచున్నారు..

# మహిళల ఉజ్వల భవితకు 'కిశోరి వికాసం'




**కోడూరు, మే 30 (వార్తాప్రభ) :** యుక్త వయసు బాలికలు, మహిళల ఉజ్వల భవితకు కిశోర వికాసం కార్యక్రమం ఉపయుక్తమని ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజ రాజేశ్వరి పేర్కొన్నారు. శుక్రవారం కోడూరు వివర్స్ కాలనీ లోని అంగన్వాడి కేంద్రం నందు కిషోర వికాసం సమర్ క్లాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాక్షత గురించి, తల్లిదండ్రులు ఇచ్చిన పాకెట్ మనీ పిల్లలు ఏ విధంగా జాగ్రత్తపరుచుకోవాలి,మహిళ సంరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, అంశాల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కుమారి, చంద్రమ్మ అంగన్వాడీ టీచర్ వాసంతి, ఆశ వర్కర్ లక్ష్మి, మహిళా పోలీస్ అంకమ్మ, కిశోర బాలికలు,వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# వినోద ప్రియులకు మంచి రోజులు

**విస్సన్నపేట,మే 30 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో సినీ వినోద ప్రియులకు కూటమి ప్రభుత్వం మంచి నిర్ణయంతో మంచి రోజులు వచ్చాయని సర్వత్ర అనుకుంటున్నారు. సినిమా థియేటర్లలో అధిక ధరలను అరికట్టేందుకు డ్రింక్స్ బిస్కెట్స్ పాప్కారణం వంటి ఆహారాలను ఎం ఆర్ పి రేట్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవడం మధ్యతరగతి కుటుంబాలకు మరపురాని మరువలేని మహోన్నత వరంగా కొనియాడుతున్నారు. జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రివర్యులు కే పవన్ కళ్యాణ్ ఆదేశాలతో రాష్ట్రంలో రెవెన్యూ శాఖ థియేటర్లలో ఎప్పుడు చేయని ప్రక్షాళన పేద కుటుంబాలు జేజేలు పలుకుతున్నారు. ఇప్పటివరకు ఒక లెక్క ఇకనుండి ఒక లెక్క అన్న చందంగా థియేటర్ల యాజమాన్యం చేసే బ్లాక్ మార్కెటింగ్ టికెట్లు విధానాన్ని కూకటివేళ్లతో పెకలించేందుకు శ్రీకారం చుట్టడం కూటమి ప్రభుత్వానికి సాధ్యమైందని తినుబండారాలు ఎమ్మార్పీ రేట్లు కి అందుబాటులోకి తేవాలని లక్ష్యం రెవెన్యూ శాఖ దాడులు మధ్యతరగతి ప్రజానీకానికి కుటుంబంతో వినోదాన్ని పంచుకునేందుకు సగం సొమ్ము ఆదా అయినట్లేనని తెలుస్తోంది. అదే బాటలో థియేటర్లలో వాహనాలకు పార్కింగ్ చార్జెస్ అధికారికంగా ఉన్నట్లా లేనట్లా అనేది ప్రభుత్వ పరంగా ఒక ప్రకటన రావాలని ప్రజల నుండి విజ్ఞప్తులు చేస్తున్నారు.

# జూన్ 1నుండి రేషన్ షాపుల్లో నే నిత్యావసర సరుకులు..



**అవనిగడ్డ,మే 30 (వార్తాప్రభ) :** రేషన్ పంపిణీ వ్యానులను ప్రభుత్వం రద్దు చేసిన నేపథ్యంలో జూన్ ఒకటో తేదీ నుండి రేషన్ షాపుల్లోనే నిత్యావసర సరుకుల పంపిణీ జరుగుతుందని చల్లపల్లి తహసీల్దార్ డి.వనజాక్షి తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రేషన్ షాపుల్లో సరుకుల పంపిణీ ఉంటుందన్నారు. రేషన్ షాపుకు రాలేని 65ఏళ్ళు పైబడిన వృద్ధులు, శారీరక వికలాంగులకు సంభందిత రేషన్ డీలర్ కార్డుదారుని వద్దకు వచ్చి . సరుకులు పంపిణీ చేస్తారన్నారు. కార్డు దారులు మార్పులను గమనించి జూన్ ఒకటో తేదీ నుండి రేషన్ షాపుల్లో సరుకులు తీసుకోవాలని తహసీల్దార్ డి.వనజాక్షి విజ్ఞప్తి చేశారు. ఇదే విధంగా నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో తహసీల్దార్లు సరుకులు పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేశారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మవారి భక్తులపై సెల్ ఫోన్ నిర్వాహకుల దాష్టికం



**పెనుగంచిప్రోలు, మే 30 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్ద కొందరి వ్యాపారుల అత్యుత్సాహం ఆలయానికి చెడ్డ పేరు తీసుకొస్తుంది. ఆలయం వద్ద సెల్ ఫోన్ భద్రపరిచే నిర్వాకులు భక్తులు పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు వెళ్తున్న మహిళా భక్తులను చేతులతో తాకి ఇబ్బంది గురి చేస్తున్నారని భక్తులు అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. అధికారులకు ఎన్ని మార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోకపోవడంపై భిన్న వాదములు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఎంతో నిష్టతో అమ్మవారికి బోనాలు సమర్పించే భక్తులు పట్ల సెల్ఫోన్ నిర్వాహకుల తీరును అడ్డుకోవాలని భక్తులు స్థానికులు కోరుతున్నారు.

## దుద్దిల్ల శ్రీధర్ బాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కుమార్ యాదవ్



**కూకట్ పల్లి, మే30(వార్తాప్రభ):**తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి,దుదిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం బంజారాహిల్స్ లోని దుదిల్ల శ్రీధర్ బాబు వాసంలో మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## షరతులు లేకుండా యువ వికాసం అమలు చేయాలి

***లబ్ధిదారుల సంఖ్య కుదింపునకు నిబంధనల కుట్ర ఆపాలి***

***లావుడ్యా సత్యనారాయణ నాయక్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు***




భద్రాద్రి కొత్తగూడెం మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి) సుజాతనగర్,తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకై యువతి యువకులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎలాంటి షరతులు లేకుండా అమలు చెయ్యాలని సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి లావుడ్యా సత్యనారాయణ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వముప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు కేవలం ప్రజలను మభ్య పెట్టె విధంగా.ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. నిరుద్యోగ యువతి, యువకుల కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలులో కూడా క్లారిటీ లేదని, ఓ వైపు సిబిల్ స్కోర్ కు సంబంధం లేదంటూనే మరో వైపు సిబిల్ స్కోర్ ఉన్నవారినే అర్హులుగా ఎంపిక చేశారన్నారు. ఇంటర్వ్యూల పేరుతో ప్రభుత్వం కాలయాపనా చేస్తూ యువతను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. పథకం అమలు కూడా దశల వారీగా ఉంటుందనే ప్రచారం నడుస్తున్న తరుణంలో స్పష్టమైన విధి విధానాలు ప్రకటించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రకటించిన రుణ పరిమితికీ తగ్గట్టుగా సబ్సిడీ రుణాలు అందించాలని అన్నారు లేనియెడల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించినారు

## ఘనంగా శ్రీ రామాలయం నాలుగవ వార్షికోత్సవ వేడుకలు...

**ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యేలు...**

**కూకట్ పల్లి, మే30(వార్తాప్రభ):**శేర్లింగంపల్లి నియోజకవర్గం



పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శివమ్మ కాలనీ లో గల శ్రీ రామాలయం 4వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి శాసనసభ్యులు పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ముఖ్యఅతిథిలను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,ఎండి ఇబ్రహీం,యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, జిల్లా గణేష్, రాజేష్ చంద్ర, కాశినాథ్ యాదవ్, ఆలయ చైర్మన్ రామచందర్, కాలనీ అధ్యక్షులు కె.నరసింహులు, సిద్దయ్య, జి.కృష్ణ, జి.అంజి, నవీన్, గిరి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ఎక్కిన డాక్టర్ వంశీ రెడ్డి



**కూకట్ పల్లి, మే30(వార్తాప్రభ):**ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ఎక్కిన తెలంగాణ డాక్టర్లు తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరం కూకట్పల్లికి చెందిన పదిమంది డాక్టర్లతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు డాక్టర్ వంశీ రెడ్డి తన డాక్టర్ల బృందంతో కలిసి నేపాల్ దేశం నుండి ట్రెక్కింగ్ చేస్తూ ఎవరెస్టు బేస్ క్యాంప్ చేరుకున్నారు.ఈ సందర్భంగా వంశి రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీ ఎవరెస్టు డేను పురస్కరించుకొని నేల మట్టం నుండి ఎవరెస్టు బేస్ క్యాంప్ 5364 మీటర్లు ఎక్కగా అక్కడి నుండి కాలపత్తర్ 5555 మీటర్ల ఎత్తు ఎక్కామని తెలిపారు. ఎవరెస్టు డే సందర్భంగా చేరుకున్నందుకు వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎవరెస్టు శిఖరము ఎక్కే బేస్ క్యాంప్ వద్ద జాతీయ జెండాను ఎగరవేసేందుకు అక్కడకు చేరుకున్నట్లు ఫోన్ లైన్లో తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేదర్ వంశీధర్, డాక్టర్ ప్రదీప్ రెడ్డీ, డాక్టర్ కమలాకర్, డాక్టర్ పవన్, డాక్టర్ రమేష్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ శివ, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఐటి బాస్ జన్మదిన వేడుకలు!!

**● కోట్లాది హృదయాలు గెలుచుకున్న ప్రజానాయకుడు శ్రీధర్ బాబు ● చిరునవ్వు చిందించి అక్కున చేర్చుకునే మహానేత దుద్దిల్ల ● టీపీసీసీ సెక్రెటరీ పెద్దెల్లి ప్రకాష్**



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 30 (వార్తాప్రభ ప్రతినిధి)**కోట్లాది హృదయాలు గెలుచుకున్న ప్రజానాయకుడు శ్రీధర్ బాబు అని టీపీసీసీ సెక్రెటరీ పెద్దెల్లి ప్రకాష్ ప్రశంసించారు. ఈ మేరకు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను శుక్రవారం ఈశ్వర కృప అనాథ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయి పంచిపెట్టారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ లీడర్ ప్రకాష్ మాట్లాడుతూ..... చిరునవ్వు చిందించి అక్కున చేర్చుకునే మహానేత దుద్దిల్ల శ్రీధర్ బాబు అని కొనియాడారు. అలాంటి నేత జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్ నిర్వహించడం శుభ సూచకమని హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిటి స్వామి, గాంధీ, గణేష్, కృష్ణస్వామి, సత్యనారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజు నాయక్ "రాజా"మనసు!!

**● ఆడపడచుల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం ● 7 ఏళ్లు 74 పెళ్లిళ్లు 7లక్షల 40వేలు నాయక్ రికార్డు ● రాజన్న చేయి ఆశీర్వాదం పండంటి జీవితానికి అద్దం ● చప్పట్లతో ప్రశంసల వర్షం కురిపించిన బామ్లా తండా ప్రజలు**

**పెద్దపల్లి: మే 30 (వార్తాప్రభ ప్రతినిధి)**రాజు నాయక్ "రాజా"మనసుకు బామ్లా నాయక్ తండా ప్రజలు పరవశించిపోతున్నారు. ఆడపడచుల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం చూసి ఫిదా అవుతున్నారు. తాజాగా శుక్రవారం అంజలి, కళ్యాణ్ కుమార్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్లి కుమార్తె అంజలికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. 7 ఏళ్లు 74 పెళ్లిళ్లు 7లక్షల 40వేలు నాయక్ రికార్డు అని పలువురు ప్రశంసిస్తున్నారు. రాజన్న చేయి ఆశీర్వాదం పండంటి జీవితానికి అద్దం అని ఆడపడుచులు ఆనందభాష్పాలు రాలుస్తూ కాళ్ళ మీద పడి ఆశీర్వాదం తీసుకొని తమ భావాలను వ్యక్త పరుస్తున్నారు. నాయకుడంటే ఇలా ఉండాలి, కుటుంబ సభ్యుడి లాగా ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ మానవతా హృదయాన్ని చాటుతున్న మాజీ సర్పంచ్ రాజు నాయక్ సేవలపై చప్పట్లతో



ప్రశంసల వర్షం కురిపించినారు బామ్లా నాయక్ తండా ప్రజలు.

# పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుడు.కొలగాని ప్రసాద్

**కోలగాని ప్రసాద్ స్థూప ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే కూనంనేని**






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 30 :(వార్తా ప్రభ **ప్రతినిధి)**సుజాతనగర్ పేదల సమస్యల పై సిపిఐ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన కోలగాని ప్రసాద్ సేవలు ఎప్పటికీ మరువలేమని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు గురువారం మండల కేంద్రంలో కొలగాని ప్రసాద్ స్థూపం ఆవిష్కరణ సిపిఐ ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బొడ్డు కేశవరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ప్రసాద్ పోలీస్ రెవెన్యూ సమస్యలు వచ్చిన స్వచ్ఛందంగా సమస్యలు ఎదుర్కొని పేద ప్రజల కోసం పనిచేశారన్నారు దాదాపు 50 సంవత్సరాల నుండి వారి కుటుంబం కమ్యూనిస్టు పార్టీలో నిబద్ధతిగా పనిచేస్తున్నారు అన్నారు 2009లో ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు మెజార్టీ ఓట్లు సుజాతనగర్ ప్రాంతం నుండి వచ్చాయని ఈ ప్రాంత ప్రజలు ఆప్యాయతలు ప్రేమ అభిమానం చూపిస్తున్నారని అన్నారు ఎమ్మెల్యేగా గెలిచినప్పటినుండి రోడ్లు డ్రైనేజీ బ్రిడ్జిలు త్రాగునీరు సాగునీరు అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని ప్రస్తుతం ఒక కోటి 20 లక్షల రూపాయలతో ప్రధాన రహదారి రోడ్డుకి ఇరువైపులా డ్రైనేజీలు మంజూరు చేస్తున్నామన్నారు కార్పొరేషన్ ఏర్పాటు జరిగినా స్థానికంగానే కార్పొరేషన్ కార్యాలయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు పరిశ్రమలు వస్తాయని పేద ప్రజలకు మెప్మా ద్వారా ఉపాధి దొరుకుతుందని అన్నారు ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తామని తాగునీటి సమస్య లేకుండా పరిష్కరిస్తానని చెప్పారు అనంతరం సిరిపురం సీతంపేటలో స్థూపావిష్కరణలో పాల్గొన్నారు ఈ సందర్భంగా కూనంనేని కి ప్రజలు ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా చుంచుపల్లి మండల కార్యదర్శి చంద్రగిరి శీను సిపిఐ మండల కార్యదర్శి భూక్య దసురు సిపిఐ జిల్లా సమితి సభ్యులు కుమారి హనుమంతరావు జక్కుల రాములు తాళ్ల వెంకటేశ్వర్లు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాలూరి పాపారావు రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు ధర్మారావు సిపిఐ మండల సహాయ కార్యదర్శి పొదిలా శ్రీనివాస్ ఏఐటియుసి మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్ వీర్ల దుర్గాప్రసాద్ మాజీ ఎంపీటీసీ మూడు గణేష్ సిపిఐ నాయకులు లావుడియా గోపి భూక్య శ్రీను కుమారి కృష్ణ దండు సురేష్ చిట్లూరు కిషోర్ మేరా మహేష్ మేకల వెంకటేష్ నరసింహారావు సిపిఐ నాయకులు కార్యకర్తలు అభిమానులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (టీజేయు) కుత్బుల్లాపూర్ నూతన కార్యాలయం ఏర్పాటు

**కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు, (టీజేయు) యూనియన్ రాష్ట్ర నాయకులు**





**కుత్బుల్లాపూర్ మే 30 (వార్తాప్రభ)** : తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (టీజేయు) నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, గాజులరామారం డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కమలాకర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి, టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి, బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, బిజెపి మేడ్చల్ జిల్లా అర్బన్ కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి, బోరంపేట్ మాజీ కౌన్సిలర్ పీసరి కృష్ణారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి ముమ్మడిశెట్టి వాసు, తెలంగాణ ఉద్యమకారులు దరువు అంజన్న, బిజెపి డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, అలాగే తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (టీజేయు) రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు, ఆదాబ్ హైదరాబాద్ ఎడిటర్ వి. సత్యం గౌడ్, (ఐ ఎఫ్ డబ్ల్యూ జె) జాతీయ ఉపాధ్యక్షులు పెద్దాపురం నరసింహ, (ఐ ఎఫ్ డబ్ల్యూ జె) జాతీయ కార్యదర్శి భరత్ కుమార్ శర్మ, (టీజేయు) ప్రధాన



కార్యదర్శి బింగి స్వామి, (టీజేయు) గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు జీ.వీ, రామకృష్ణ , (టీజేయు) మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు వల్లపు శ్రీనివాస్, ప్రభ దినపత్రిక ఎడిటర్ బైరోజు కిషోర్ చారి, విచ్చేసి యూనియన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఒక జర్నలిస్టు యూనియన్ కార్యాలయం ప్రారంభం కావడం చాలా సంతోషదాయకంగా ఉందని అన్నారు. టి జే యు ఆశయాలు, లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే దిశగా ఇది కీలకమైన పాత్ర పోషిస్తుందని ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు ప్రభుత్వాం అలాగే నాయకులు, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి తోడ్పడుతున్న జర్నలిస్టు మిత్రులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో (టీజేయు) కుత్బుల్లాపూర్ అధ్యక్షులు బొల్లమల్ల నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి ఎర్రోజు సత్యం, కోశాధికారి ఎం.ఎన్ చారి, ఉపాధ్యక్షులు రజిని, సహాయ కార్యదర్శి బైరోజు మహేష్, యూనియన్ సభ్యులు తోటి జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



వార్తా ప్రభ

# హైదరాబాద్

## ఘనంగా సాయికుమార్ జన్మదిన వేడుకలు.



**కూకట్ పల్లి, మే 30(వార్తాప్రభ):** బిజెవైయం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.కొరడాల నరేష్. శుక్రవారం బీజేవైయం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్ జన్మదిన సందర్భంగా బిజెపి బిజెవైఎం నాయకులతో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కొరడాల నరేష్ సాయికుమార్ కు శాలువాతో సన్మానించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లంగటి నరేందర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు శ్రీనాథ్, హరీష్ రెడ్డి,కూకట్పల్లి డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు అవినాష్ పటేల్, లోకేష్,సిద్ధార్థ్,దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ నో టొబాకో డే 2025 - ఆరోగ్య అవగాహన సదస్సు

**బ్లిస్ బర్గ్ ఫ్యూచర్ ఆఫ్ హెూప్ మరియు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ సెమినార్**



**హైదరాబాద్: మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పొగాకు వ్యసనం నుండి యువతను, సమాజాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి పిలుపునిచ్చారు. 'వరల్డ్ నో టొబాకో డే 2025' సందర్భంగా బ్లిస్ బర్గ్ ఫ్యూచర్ ఆఫ్ హెూప్ ,తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్లోని ఒక హెూటల్లో జాతీయ స్థాయి ఆరోగ్య అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి ముఖ్య అతిథిగా, డాక్టర్ వినయ్ సరికొండ విశిష్ట అతిథిగా, పలువురు ప్రముఖ వైద్య నిపుణులు, సామాజిక వేత్తలు పాల్గొన్నారు. జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ , పొగాకు వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను వివరించారు. "పొగాకు వాడకం వ్యక్తిని మాత్రమే కాదు, కుటుంబాన్ని, సమాజాన్ని నాశనం చేస్తుంది. నేరుగా పొగాకు వినియోగించే వారితో పాటు, వారి చుట్టూ ఉండే వారు కూడా సెకండ్‌హ్యాండ్ స్మోక్ ద్వారా తీవ్ర ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారు. శ్వాసకోశ సమస్యలు, ఆస్తమా, న్యూమోనియా, ఊపిరితిత్తుల క్యాన్సర్, గుండె జబ్బులు వంటి రుగ్మతలు సంభవిస్తాయి. ఇవి యువత భవిష్యత్తును చీకటిలోకి నెట్టివేస్తాయి. మనమంతా కలిసి ఈ వ్యసనానికి వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పేర్కొన్నారు. "మనసు మారితే మార్గం సుగమం అనే సామెతను స్ఫూర్తిగా తీసుకొని ఈ సదస్సును నిర్వహించాము," అని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 80 లక్షల మంది పొగాకు వల్ల మరణిస్తున్నారు. వీరిలో 12 లక్షల మంది సెకండ్‌హ్యాండ్ స్మోక్ బాధితులు. భారతదేశంలో 27.5 కోట్ల మంది పొగాకు వినియోగదారులు ఉన్నారు, ఇది అత్యధికం. ఈ గణాంకాలు సమాజంలో అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు లక్ష్యంగా నిర్వహించబడింది. పొగాకు పరిశ్రమ యువతను ఆకర్షించేందుకు ఉపయోగించే మోసపూరిత వ్యూహాలను బహిర్గతం చేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం. గుట్కా, పాన్ మసాలా, సిగరెట్ వంటి పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే ప్రమాదాలపై సమాజంలో చైతన్యం తీసుకొచ్చేందుకు ఈ సదస్సు నిర్వహించబడింది. పొగాకు వ్యతిరేక ఉద్యమంలో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేయాలని ఈ కార్యక్రమం ద్వారా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినయ్ సరికొండ , ఇంటలెక్చువల్ ఫోరమ్ ఉపాధ్యక్షురాలు డాక్టర్ రమాదేవి , తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ అడ్వైజర్ హేమంత్ బత్తుల, మేధావులు, సాఫ్ట్వేర్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

## స్వాధీనంలోకి నాల్గవ తరగతి సంఘ కార్యాలయము.

**జగిత్యాల మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘంజిల్లా కార్యాలయంను కొత్తగా ఎన్నికైన నూతన కార్యవర్గం జిల్లా అధ్యక్షురాలు కె.అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం స్వాధీనం లోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు అరుణ మాట్లాడుతూ నూతన కార్యవర్గం గా మేము ఎన్నికయ్యామని,నెల రోజులు కావస్తున్నా పాత కార్యవర్గం సంఘ భవనాన్ని స్వాధీనం చేయక పోవడంతో సాధారణ సభ్యులు,విలేకరుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నామన్నారు.. జిల్లాలోని నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తామని,రాష్ట్ర సంఘం ఎ పిలుపు నిచ్చినా విజయవంతం చేస్తామని పేర్కొన్నారు.జిల్లాలోని నాల్గవ తరగతి ఉద్యోగులు ఏ సమస్యలు వచ్చినా తమకు తెలిపితే పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉమ్మడి నారాయణ,అసోసియేట్ ప్రెసిడెంట్ ఎస్.రాజేందర్,ట్రెజరర్ ఎం.డి.నసీరోద్దీన్,జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## లోకేష్ నలభై...పవన్ పాతిక...జగన్ ముప్పై !

ఈ అంకెలేంటి ఈ లెక్కలేంటి అని అనుకుంటున్నారా. ఏమీ కంగారు పడాల్సింది లేదు. ఈ అంకెలు రాజకీయ గణిత శాస్త్రంలో కీలకమైనవి. మన నాయకులు వారి ఆకాంక్షలకు ప్రతిబింబాలుగా చూడాల్సి ఉంది. ఏపీలో చూస్తే ముగ్గురు భవిష్యత్తు నాయకుల లక్ష్యాలుగా కూడా వీటిని భావించాల్సి ఉంది.ఏపీలో సుదీర్ఘమైన రాజకీయ జీవితం అందుకున్న వారు చంద్రబాబు. ఆయన రాజకీయ జీవితం 2028 నాటికి అక్షరాలా యాభై ఏళ్ళు. బాబు మాదిరిగా అర్ధ శతాబ్ద రాజకీయం చేయాలని అందరికీ ఉంటుంది. ఆ తరువాత తరంలో చూస్తే ముగ్గురు నాయకులు దానికి తగిన ప్రాతిపదికను తయారు చేసుకుంటున్నారు. వారిలో ఒకాయన ఇప్పటికే ముఖమంత్రి అయ్యారు. ఆయనే జగన్. తన రాజకీయ జీవితం మరో ముప్పయ్యేళ్ళ పాటు కొనసాగిస్తాను అని జగన్ పార్టీ నాయకులకు పదే పదే చెబుతున్నారు.నాతో కలసి వచ్చే వారు పార్టీ కోసం నిబద్ధతో పనిచేయాలని ఆయన సూచిస్తున్నారు. తాను సుదీర్ఘమైన రాజకీయాన్ని చేస్తాను అని భరోసా ఇస్తున్నారు. ఈ మధ్యలో గెలుపు ఓటములు తనను ఏ మాత్రం ప్రభావితం చేయవని పార్టీ నేతలు కూడా కష్టాలు శాశ్వతం అనుకుని కృంగిపోకుండా ముందుకు అడుగులు వేయాలని జగన్ కోరుతున్నారు. సో జగన్ రాజకీయ జీవితం మరో మూడు దశాబ్దాలు అన్న మాట. అంటే 2055 దాకా జగన్ రాజకీయ రంగంలో క్రియాశీలంగా ఉంటాను అని చెబుతున్నారని అనుకోవాలి.ఇక టీడీపీకి ఫ్యూచర్ లీడర్, కాబోయే సీఎం గా అందరి చేత పిలిపించుకుంటున్న నారా లోకేష్ మరో నాలుగు దశాబ్దాల రాజకీయం చేస్తాను అని అంటున్నారు. మహానాడులో మూడు రోజుల పాటు జరిగిన కార్యక్రమంలో ఆయన స్పీచ్ వింటే అదే అర్థం అవుతుంది. మరో నాలుగు దశాబ్దాల పాటు టీడీపీని నిలబెడతామని శపథం చేస్తున్నారు. లోకేష్ వయసు ఇపుడు 42 ఏళ్ళు. ఆయన 82 ఏళ్ళ వయసు వచ్చేంతవరకూ తాను ఎత్తిన టీడీపీ జెండాను వదిలిపెట్టను అని అంటున్నారు. సో లోకేష్ భారీ టార్గెట్ నే సెట్ చేసుకున్నారన్న మాట.ఇక జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విషయం తీసుకుంటే పాతికేళ్ళ రాజకీయం అన్నది ఆయన స్లోగన్. ఆయన అసలైన రాజకీయం 2024 నుంచే స్టార్ట్ అయింది అని చెప్పుకోవాల్సి ఉంటుంది. అన్ని ఆశలు తీరి ఉప ముఖ్యమంత్రి వంటి కీలక పదవి ఆయనను వరించింది. దాంతో ఆయన ప్రజలకు చేయాల్సిన సాయం చేయగలుతున్నారు ఇక ఇదే ఊపుతో ఆయన మరిన్ని సార్లు కూటమి గెలవాలని బలంగా కోరుకుంటున్నారు. అంతే కాదు, పాతికేళ్ళ పాటు రాజకీయం చేయడం ద్వారా ఏపీ రూపురేఖలను మార్చాలని పవన్ తపన పడుతున్నారు.

## బుడమేరు వరదకు శాశ్వత నివారణగా సిసివాల్

***పనులు నత్తనడక సాగడంపై మంత్రి నిమ్మల సీరియస్***

***సిసి వాల్ పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు***





ఇబ్రహీంపట్నం,మే 30(వార్తా ప్రభ ప్రతినిధి):గతంలో బుడమేరు వరదకు పడిన మూడు గండ్లను కలుపుతూ నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు నత్తనడక సాగడంపై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే మూడు సార్లు స్వయంగా వచ్చి క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించి, సీజన్ మొదలయ్యే నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశించినా పనులు నెమ్మదించడంతో ఏజెన్సీకి నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం జలవనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి, సిఈ సుగుణాకరరావులతో కలసి పనులు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు.గతేడాది వచ్చిన బుడమేరు వరదల వల్ల విజయవాడ తీవ్రముంపుకు గురైందని, ఆగండ్లను పూడ్చడానికి గట్లపైనే ఉండి రాత్రింభవళ్ళు పనిచేశామని, స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం పది రోజులు బస్సులోనే ఉండి పర్యవేక్షించారని గుర్తు చేశారు. గతంలో కూడా పులివాగుకు వరదలు వచ్చిన సమయంలో ఇదే ప్రాంతంలో పలు మార్లు గండ్లుపడ్డాయని అధికారులు, స్థానిక ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం గతంలో పడిన మూడు గండ్లను కలుపుతూ శాశ్వతప్రాతిపదికన సిసి వాల్ నిర్మాణం కొరకు 23 కోట్ల రూపాయల అగ్రిమెంట్ వాల్యూతో టెండర్లు కూడా పిలిచి పనులు కూడా చేపట్టడం జరిగిందని స్పష్టం చేశారు. ఐతే పనులు నెమ్మదిగా సాగుతుండటం, సరిపడినంత మెషినరీగానీ, సిబ్బంది గానీ లేకపోవడంతో ఏజెన్సీ, అధికారులపై మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఉండేలా పనులు పూర్తి చేయడానికి వీలుగా సరిపడినంత మెషినరీ గానీ, సిబ్బంది గానీ సమకూర్చుకుని మూడు షిఫ్ట్ లలో, రాత్రి పగలు, పనులు చేయాలని ఆదేశించారు. వర్క్ షెడ్యూల్ ను రోజువారీ వేసుకుని, ఎప్పటికప్పుడు పనుల పురోగతిని సమీక్షిస్తూ యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని హెచ్చరించారు.

## జీవిత సత్యాలు




చిన్నప్పుడు దేన్నయినా
నిలబడాలోయ్! పట్టుకుని
పెద్దయ్యాక దేన్నయినా
నిలబడాలోయ్! తట్టుకుని
బాల్యంలో తండ్రి చేయి
పట్టుకుని నడవాలోయ్!
వృద్ధాప్యంలో నీ చేయి
పట్టుకుని నడపాలోయ్!
పెద్దవారి సూచనలు
పాటిస్తే క్షేమకరము
బాగుపడును జీవితాలు
వర్ధిల్లును కుటుంబాలు
మనిషి జీవితం విచిత్రము
తడబడకు ఏమాత్రము
పోరాడితే విజయము
అవుతుందోయ్! నీ సొంతము

గద్వాలసోమన్న,
సెల్:9866414580

# యోగా కార్యక్రమంలో పాల్గొన్న 50 నుండి 54 సచివాలయం సిబ్బంది

- విఎంసీ సిబ్బంది, ప్రజలు, యోగా, ధ్యానాల్లో భాగస్వామ్యం కావాలి
- వి ఎమ్ సి శానిటరీ సూపర్వైజర్ ఓబేశ్వరరావు పిలుపు







**విజయవాడ పశ్చిమ మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఈ నెల 21 తేదీ నుంచి ప్రతిరోజు యోగాలో శిక్షణ పొందిన 50 నుండి 54 డివిజన్ సచివాలయం సిబ్బందితో జూన్ 21 2025వ తేదీ వరకు స్థానికులకు యోగా దినోత్సవం సందర్భంగా యోగా నేర్పి,యోగా చేయబడుతుందని వి ఎమ్ సి శానిటరీ విభాగం అధికారులు తెలిపారు. ఇక్కడ ట్రైనింగ్ అయినా సచివాలయ సిబ్బంది వారి వారి డివిజన్లో ప్రజలను ఉత్తేజపరిచి మరియు వారిని కూడా భాగస్వాములుగా చేయవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో 50 51 52 53 54 డివిజన్లో సంబంధించిన సచివాలయ సిబ్బంది సానిటరీ ఇన్స్పెక్టర్లు శానిటరీ సూపర్వైజర్లు అలాగే శివరామ ప్రసాద్, ఓబేశ్వరరావు, హెల్త్ ఆఫీసర్ 1 అన్నపూర్ణ పాల్గొన్నారు. శుక్రవారం సర్కిల్ వన్ పరిధిలోని కేబీఎన్ కాలేజీలో ఇంటర్నేషనల్ యోగ డే లోని కర్టెన్ రేసింగ్ లో భాగంగా ఈ కాలేజీకి కేటాయించిన అన్ని సచివాలయాల సెక్రటరీలు శానిటరీ ఇన్స్పెక్టర్లు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అందరితో యోగాసనాలు చేయించడం మరియు సంకల్పం చేయించడం కూడా జరిగింది. యోగా ఇది నిత్యజీవితంలో ఒక దైనిందని కార్యక్రమముగా చేయడం వలన మానసిక ఆరోగ్య ఆహ్లాదానికి చాలా బాగుంటుందని ఈ సెంటర్ కి కేటాయించిన మాస్టర్ ట్రైనర్ ఐ. రామయ్య అన్నారు. అందరి చేత ప్రార్ధన, సంకల్పం చేయించారు. ఈ విషయాన్ని ప్రజలకి సంబంధించిన సచివాలయ సిబ్బంది తెలియపరచి రిజిస్టర్ చేసిన వారిని యోగ మరియు ధ్యానం పైన ఇంట్రెస్ట్ ఉన్నవారిని భాగస్వాములు కావాలని శానీటరీ సూపర్వైజర్ ఓబేశ్వరరావు పిలుపునిచ్చారు.

# హిందూ ధర్మ రక్షణ కు కృషి చేయాలి

- బాపట్ల జిల్లా కన్వీనర్ శ్రీనివాసుల శ్రీనివాస్



**చెరుకుపల్లి మండలం మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా సమావేశం గుళ్ళపల్లి నూకాలమ్మ తల్లి దేవస్థానం లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కన్వీనర్ శ్రీనివాసుల శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెలలో శివాజీ పట్టాభిషేకం మహోత్సవాలను హిందూ సామ్రాజ్య దినోత్సవం గా జరుపుకుంటూ చత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిగా హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని పిలుపునిచ్చారు. జూన్ నెలలో ఒకటవ తేదీ నుండి 5వ తేదీ వరకు మండల సమావేశాలు, 14వ తేదీ రెండవ శనివారం సత్సంగం నిర్వహించాలని 6, 23 తేదీలలో ఏకాదశి నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించాలని తెలియజేశారు.9 వ తేదీ హిందూ సామ్రాజ్య దినోత్సవాన్ని ఉత్సవాలు నిర్వహించుకోవాలన్నారు.జిల్లా మహిళా కన్వీనర్ "బొలగాని విజయలక్ష్మి" మాట్లాడుతూ జూన్11 తేదీలో ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని అన్ని దేవాలయాల్లో సామూహిక హారతులు మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించాలన్నారు. రైతులు పాడిపంటలు కలిగి రైతులు సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలవికాస్ కన్వీనర్ "యల్లాప్రగడ సీతాపతి" మాట్లాడుతూ మన ద్వారా నిర్మాణమైన ఎస్ టి, ఎస్ సి, మత్స్యకార కాలనీల దేవాలయాల్లో ఆచార్య మాతాజీ లను ఎంపిక చేసి బాలవికాస్ కేంద్రాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, కన్వీనర్లు బొలగాని వెంకటేశ్వర్లు, పడమట వెంకటేశ్వరరావు, చిల్లా సత్యనారాయణ , ధర్మ ప్రచారకులు చింతల మురళీకృష్ణ, దండుప్రోలు వెంకట్రావు, తులసి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరంగా ఓటర్ నమోదు ప్రక్రియ జరుగుతుండాలి

- సెంట్రల్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ మరియు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం ఆదేశాలు





**విజయవాడ పశ్చిమ మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నిరంతరంగా ఓటర్ నమోదు ప్రక్రియ జరుగుతుండాలి అని సెంట్రల్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ మరియు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం అన్నారు. శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల తమ ఛాంబర్ నందు సెంట్రల్ నియోజకవర్గం రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరుగా నమోదు చేసే ప్రక్రియ నిరంతరాయంగా జరుగుతుండేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు అందుకు అనుగుణంగా ప్రతి ఏ ఈ ఆర్ వో తన పరిధిలో గల పోలింగ్ స్టేషన్లలో ఉన్న కాలేజీలలో ఒక ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేసి ప్రతిరోజు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేసే ప్రక్రియను చేయాలని అధికారులను ఆదేశించారు. నమోదైన ప్రతి ఒక్కరికి పీ.వీ.సీ ఓటర్ కార్డ్ వారికి అందేటట్టు చర్యలు తీసుకోవాలి అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థలో కూడా ఒక ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసి నిరంతరం ఓటర్ నమోదు ప్రక్రియను సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు అందేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒక కుటుంబంలో ఉన్న ఓటర్లందరికి ఒకే పోలింగ్ బూత్ లో ఓటు వేసే అవకాశం వచ్చేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏ వి ఆర్ వో ల పర్యవేక్షణలో ప్రతిబిఎల్ఓ ప్రతి వీధిలో ఉన్న డోర్ నంబర్లలో ఉన్న ప్రజలను పూర్తిగా సర్వే చేసి వారికి ఉన్న పోలింగ్ కేంద్రాలు కూడా ఒకే చోట ఉన్నాయా లేదా వంటి విషయాలపై నిర్ధారించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఏ ఈ ఆర్ వో బిఎల్ఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించి, వారిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని కమిషనర్ అన్నారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు నరహరిశెట్టి నరసింహారావు ( ఐ ఎన్ సి), ఎన్ వీరభద్రరావు (సీపీఐ), ఎం బాబురావు (సీపీఐ (ఎమ్)), తరుణ్ కాకాని (బీజేపీ), ఎన్ సాంబశివరావు (టీ డీ పి), జి సుందర్ పాల్ (వైసీపీ), ఏ ఈ ఆర్ ఓ లు చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, జోనల్ కమిషనర్ కే. ప్రభుదాస్, పర్యవేక్షణ ఇంజనీర్ పి. సత్యకుమారి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, సెంట్రల్ తహసిల్దార్ ఎం వెంకటరామయ్య, నార్త్ సాహసిల్దార్ శ్రీమతి ఎమ్ సూర్యరావు, సెంట్రల్ డిప్యూటీ తహసీల్దార్ టీ. సురేష్ కుమార్, పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో మీరు పాల్గొనవచ్చు



**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**

**విజయవాడ పశ్చిమ మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జూన్ 21 2025 విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం లో అందరూ పాల్గొనవచ్చునని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. అందుకు ఇంటర్నేషనల్ యోగ డే సర్వేలో పాల్గొని ప్రజల సమతాన్ని తెలుపవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జూన్ 21, 2025న విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొనడానికి ఆసక్తి ఉన్నవారు ఇంటర్నేషనల్ యోగ డే పార్టిసిపెంట్ సర్వేలో పాల్గొని వారు తమ సమ్మతాన్ని తెలుపవచ్చని తెలిపారు. సచివాలయం సిబ్బంది తమ వద్దకు వచ్చినప్పుడు ఇంటర్నేషనల్ యోగ దినోత్సవం లో మీకు పాల్గొనేందుకు ఆసక్తి ఉందా లేదా అనే ప్రశ్నతో చేస్తున్న సర్వేలో ప్రజలు పాల్గొని, ఆసక్తి ఉన్నవారు తెలిపి అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొనే సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కమిషనర్ తెలిపారు. ప్రజల వద్దకు వచ్చిన సచివాలయం సిబ్బందికి ఓటీపీ తెలిపి వారు ఈ సర్వేలో సహకరించవలసిందిగా కోరారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 64 వార్డులలో ప్రతి వార్డులో యోగాంధ్ర కార్యక్రమాలను దిగ్విజయం చేసేందుకు ప్రజలు, సిబ్బంది పాల్గొని తమ ఆరోగ్యం పట్ల ముందడుగు వేస్తూ ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు యోగాన్ని చేస్తున్నారని తెలిపారు.

హిందూ దేవాలయాలభూముల్ని, వక్ఫ్ బోర్డ్ భూముల్ని వేలం

# వేయకుండా లీజ్ ఇచ్చే హక్కు కూటమి ప్రభుత్వం కి లేదు

**గుంటూరు పార్లమెంట్ వైసీపీ పరిశీలకులు పోతిన వెంకట మహేష్**



**విజయవాడ పశ్చిమ మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దేవుడు భూముల్ని అక్రమ పద్ధతిలో లీజ్ ఇచ్చి వేల కోట్ల రూపాయల డబ్బులు కొట్టేయడానికి లక్షల కోట్ల రూపాయల దేవుడు ఆస్తులు కొట్టేయడానికి పన్నుతున్న కుట్ర పన్నారని కూటమి ప్రభుత్వ భూదోపిడి రాష్ట్ర ప్రజలకు అర్థమవుతుందని గుంటూరు పార్లమెంట్ వైసీపీ పరిశీలకులు పోతిన వెంకట మహేష్ ఆరోపించారు. సామాన్యుల భూముల్ని మాత్రమే కాదు దేవుళ్ళ భూములను కూడా కొల్లగొట్టేస్తున్నారు. కనుకనే కూటమి ప్రభుత్వాన్ని భూ బకాసురుల ప్రభుత్వం అంటున్నారని పోతిన మీడియాతో అన్నారు.విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ప్రతిష్ట దిగజార్చి నిర్ణయాలను ఆలయ అధికారులు తీసుకోవద్దని హెచ్చరించారు.ఆలయాల్లో కాంట్రాక్టు అన్ని హిందువులకే ఇస్తామని చెప్పి కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో మాత్రం కాంట్రాక్ట్ లన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్పిన అన్యమతస్తులకు కేటాయించడానికి తీవ్రంగావ్యతిరేకిస్తున్నామన్నారు.అమ్మవారి ఆలయంలోని అన్యమతస్తుల కేటాయించిన కాంటాక్లను తక్షణమే రద్దు చేయాలి. ఆలయ పవిత్రతను కాపాడాలి లేదంటే అమ్మవారి భక్తులను హిందూ సమాజంతో కలిపి ఉద్యమిస్తామన్నారు.

## రేపు ప్రముఖ రచయిత్రి పి. సత్యవతి తో కథాసంధి



**విజయవాడ పశ్చిమ మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కేంద్ర సాహిత్య అకాడమీ, విజయవాడ సాహితీమిత్రులు సంయుక్త నిర్వహణలో ప్రముఖ కథా రచయిత్రి పి. సత్యవతి తో కథాసంధి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అకాడమీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు, శ్రీ శ్రీ విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. అనువాదంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్న సత్యవతి తెలుగు కథా రచనలో ఉన్నత స్థాయి రచయిత్రి అని, ఇల్లలకగానే, సూపర్ మామ్ సింద్రోమ్, దమయంతి కూతురు లాంటి కథలు స్త్రీవాద దృక్కోణంలో పాఠకులను ఆలోచింపజేసాయని వారు ఆ ప్రకటన లో పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రజాశక్తి నగర్ లోని శిఖర స్కూల్ లో జరిగే కథాసంధి కార్యక్రమంలో ఆమె తన కథా రచన నేపథ్యాన్ని వివరించి కథా పఠనంతో పాటు ప్రేక్షకుల ప్రశ్నలకు జవాబులు చెబుతారని వారు తెలిపారు.

## ఉచితం కంటి వైద్య శిబిరం


***హజ్రత్ సయ్యద్ షాబుఖారి ఆస్థానలో మ్యాక్స్ విజన్ కంటి ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు***



ఇబ్రహీంపట్నం,మే 30(వార్తా ప్రభ ప్రతినిధి):కొండపల్లిలోని హజరత్ సయ్యద్ షాబుఖారి ఆస్థానలో శుక్రవారం నాడు ప్రముఖ కంటి వైద్య వైద్యశాల మాక్స్ విజన్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో కంప్యూటర్ లో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. పలువురికి కంటిలో శుక్లాలు గుర్తించారు. మాక్స్ విజన్ హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ పథకం ఉన్నవారికి ఉచితంగా, లేనివారికి రాయితీతో శుక్లాలు ఆపరేషన్ నిర్వహిస్తామని వైద్యుడు తెలిపారు. కళ్ళజోళ్ళు అవసరమైన వారికి అమీరి ఆప్టికల్స్ వారు 50% రాయితీతో కళ్ళజోడు అందజేశారు. విజయవాడ ఏలూరు రోడ్లో గల తమ ఆప్టికల్స్ కు సంప్రదించిన వారికి అందుబాటు ధరలో 50% రాయితీతో కళ్ళజోడు అందిస్తామని ఆప్టికల్స్ అధినేత సైఫుల్ల ఖాన్ తెలిపారు. పేదలకు ఉపయోగపడే విధంగా షాబుకారి ఆస్థానలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించేందుకు తమకు సహకారం అందించిన అల్తాఫ్ బాబాకు ధన్యవాదాలు తెలిపారు. 200 మందికి పైగా ఈ వైద్య శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాక్సోవిజన్ కంటి వైద్య నిపుణులు అహ్మద్ పాషా, శంకర్, రాజేశ్వరి సందీపాము రవి, కరీముల్లా, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## రేపు పవిత్ర సంగమంలో సామూహిక యోగా

**మున్సిపల్ కమిషనర్ బి.రమ్యకీర్తన**



**ఇబ్రహీంపట్నం, మే 30 (వార్తా ప్రభ ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర - 2025 కార్యక్రమాల్లో భాగంగా కొండపల్లి పట్టణ పరిధిలోని పవిత్ర సంగమం ఘాట్ లో జూన్ 1న ఉదయం 5:30 గంటలకు సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ బి.రమ్యకీర్తన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. పట్టణ ప్రజలు కూడా ఈ సామూహిక యోగాలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# పాడి రైతుల సంక్షేమం కి అవసరమైన పరిశ్రమలను నెలకొల్పేందుకు కృషి

## కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు వెల్లడి

**విజయవాడ పశ్చిమ, మే 30: (వార్తా ప్రభ ప్రతినిధి)**పాడి రైతులకు అవసరమైన పరిశ్రమలను నెలకొల్పేందుకు కృషి చేయాలని తమ పాలకవర్గ సమావేశంలో నిర్ణయించడం జరిగిందని కృష్ణ మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు చెప్పారు. శుక్రవారం విజయవాడ పాల ఫ్యాక్టరీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఆరు దశాబ్దాలుగా పాడి రైతుల, వినియోగదారుల సంక్షేమం రెండు కళ్ళుగా యూనియన్ పనిచేస్తుందని చెప్పారు. జాతీయ స్థాయిలో గుజరాత్ లోని ఆనంద్ లో జరిగిన సహకార భారతి సమావేశంలో విజయ డెయిరీ సక్సెస్ స్టోరీ ని ప్రజెంట్ చేయడం జరిగిందన్నారు. అలాగే సహకార భారతి డెయిరీ సెల్ కు సంబంధించి జాతీయస్థాయిలో పదిమందితో ఏర్పాటు చేసిన స్టీరింగ్ కమిటీ లో తనను సభ్యునిగా నియమించినట్లు చెప్పారు. సీఎం



చంద్రబాబు, ప్రధాన మంత్రి మోడీ, కేంద్రమంత్రి అమిత్ షా ఆశయాల మేరకు రైతులకు అవసరమైన పరిశ్రమలు నెలకొల్పేందుకు కృషి చేయాలని నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే పాలు, పాల ఉప ఉత్పత్తులను ప్రజలకు అందజేస్తున్నామని ఆంజనేయులు వివరించారు. తాజాగా నేడు ఆవు నెయ్యి, గేదె నెయ్యి కిలో ,అరకిలో ,200 గ్రాముల పరిమాణంలో మార్కెట్లోకి విడుదల చేశామని చెప్పారు. దేశ విదేశాల్లో కృష్ణా మిల్క్ యూనియన్ కు మంచి ప్రజాదరణ ఉందని ఆయన అన్నారు. సహకార భారతి సంస్థ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు అడ్డూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ 1979లో సహకార భారతి స్థాపించిన తర్వాత సహకారంలోని వివిధ విభాగాల బలోపేతానికి సహకార భారతి కృషి చేస్తూ వచ్చిందని చెప్పారు. కాగా సహకారభారతిలోని డైరీ డెయిరీ సెల్ కి సంబంధించి గుజరాత్ లోని ఆనంద్ లో జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ నుంచి విజయ డెయిరీ విజయగాథ ను ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందని వివరించారు. సహకార రంగంలో ఉన్న పలు విభాగాలకు సంబంధించి వివిధ రకాల సెల్ లను ఏర్పాటు చేసి ఆయా సెల్ ద్వారా ఆయా పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో కృష్ణ మిల్క్ యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర్ బాబు, సమితి సభ్యులు, ట్రస్ట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

### అంకురార్పణతో ప్రారంభం అయిన పెద్ద రామాలయం

# నూతన దేవాలయ ప్రతిష్ట మహోత్సవాలు



**జగ్గయ్యపేట మే 30 (వార్తప్రభ )** పట్టణం చెరువు బజార్ లో శ్రీ సీతారామ స్వామి దేవాలయం (శ్రీ ధనశైల సీతారామ స్వామి,పెద్ద రామాలయం) పునః నిర్మాణాని పూర్తి చేసుకోవడం జరిగింది. ఈ నూతన దేవాలయ ప్రారంభ ఏర్పాట్లను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణలో జరుగుతుంది. ఈ కార్యక్రమాని ది:30/05/25 నుండి ది : 02/06/25 వరకు త్రయాహ్నిక ఏక కుండాత్మక శ్రీ భగవద్రామానుజ,శ్రీ శఠకోప,శ్రీ గోదా, శ్రీ సంతాన వేణుగోపాల స్వామి సహిత శ్రీ సీతాలక్ష్మణహనుమత్సమేత శ్రీ రామచంద్ర స్వామి వారి జీర్ణోద్ధరణ ప్రయుక్త నూతన శిలామయ ఆలయ,యంత్ర, విగ్రహ,ధ్వజస్థంభ, గర్భాలయ విమానశిఖర కలశ ప్రతిష్ట మహా కుంభ సంప్రోక్షణ కార్యక్రమాని ప్రారంభించడం జరిగింది. ఈ మహోత్సవ కార్యక్రమంలో ఏర్పాటు లో భాగంగా శుక్రవారం ప్రారంభ సందర్భంగా పురోహితుల మంత్రోచ్చారణ నడుమ శ్రీ సీతారామ లక్ష్మణల స్వామి అమ్మవార్లు మరియు ఆలయ దేవతామూర్తుల విగ్రహాల ఆవాహన కార్యక్రమాని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట ముఖ్య అతిథులుగా శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి మంగళా శాసనములతో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ పర్యవేక్షణలోను, బలుసుపాడు స్వామిజీ శ్రీ గెంటెల వెంకటరమణ ముఖ్య అతిథులుగా పాల్గుంటారని దేవస్థానం ఈఓ హరి దుర్గా ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నే ముఖ్య అతిథులుకు,భక్తులకు శాసనసభ్యుల శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సోదరులు శ్రీరాం ధనుంజయ, శ్రీరాం సాయి,మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు మరియు శ్రీరాం బ్రదర్స్ వారి అనుచరులు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య కళ్యాణం,గోదా కళ్యాణం,పరంపరోత్సవ శాశ్విత ధర్మకర్త తుమ్మేపల్లి నరేంద్ర మరియు వారి సోదరులు,మాజీ ఆలయ చైర్మన్ తుమ్మేపల్లి వెంకటేశ్వరరావు,పేరూరి వెంకటేశ్వర్లు మరియు భక్త బృందం జరిగిన అంకురార్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి రోజు జరుగుతున్న కార్యక్రమంలో భక్తులు పాల్గొని, స్వామివారి ఆశీస్సులు అందుకోవాలని ఆలయ ఈఓ హరి దుర్గా ప్రసాద్ తెలియజేశారు.

## లింగాల కాజ్ వే పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**వత్సవాయి మే 30 (వార్తప్రభ)**మండలం లో 2 (రెండు) కోట్ల రూపాయల నిధులతో మరమ్మత్తులు జరుగుతున్న వత్సవాయి మండలం, లింగాల కాజ్ వే పనులను శుక్రవారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పరిశీలించారు. ఎమ్మెల్యే స్వయంగా పనుల పురోగతి తీరును సంబంధిత అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పనులు త్వరితగతిన ముగిసేలా అవసరమైన చర్యలు తీసుకొని పనులు పూర్తి చేసి సకాలంలో రాకపోకలు జరిగేలా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే తాతయ్య ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, తొండపు జగన్మోహన్రావు, చావా నాగేశ్వరరావు, బొల్లా వెంకటేశ్వరరావు,చిట్టూరి రమేష్ నెల్లూరి శ్రీను, చెన్న బాలకృష్ణ, నర్మనేని శ్రీను, గుత్త భద్రయ్య, ముత్తినేని అశోక్, మార్కపుడి వంశీ, దోగుపర్తి బాబు, శశి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివంగత ఎర్రా రామారావు అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్ ఎస్ బేగ్



**విజయవాడ పశ్చిమ మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మనిషి బతికుండగా అన్నిరకాలా వాడుకొని వదిలేసే ఈ రోజుల్లో కూడా చనిపోయిన తెదేపా సీనియర్ నాయకుడు అందరికి ఆప్తుడు, స్నేహశీలి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్రా రామారావు అంతిమయాత్రలో ఆంధ్రప్రదేశ్ లిడ్ కాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాల రావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం ఎస్ బేగ్, ఆంధ్రప్రదేశ్ మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మున్నయ్య రామారావు పార్థివదేహం పై తెలుగుదేశం పార్టీ జెండా కప్పి అంతిమయాత్రలో పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

### గృహ నిర్మాణ పురోగతిపై అధికారులతో సమావేశం నిర్వహించిన

# జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో గృహ నిర్మాణంలో పురోగతి లేకుంటే ఉపేక్షించేది లేదని, బాధ్యులైన వారిని సస్పెండ్ చేయక తప్పదని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను హెచ్చరించారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో గృహ నిర్మాణ పురోగతిపై మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లతో సమావేశం నిర్వహించి మండలాల వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణం చాలా వెనుకబడి ఉందన్నారు. గత 15 రోజులు కిందట నుండి గృహ నిర్మాణంలో చాలా మండలాల్లో అనుకున్న స్థాయిలో పురోగతి లేదన్నారు. ఈనెల 13వ తేదీన సమీక్షించినప్పుడు 910 గృహాలను పూర్తి చేయాలన్నది లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ కేవలం 412 గృహాలు మాత్రమే పూర్తి చేశారన్నారు. మచిలీపట్నం పట్టణం, అవనిగడ్డ కోడూరు గన్నవరం చల్లపల్లి పెదపారుపూడి కృత్తివెన్ను మోపిదేవి గుడివాడ నాగాయలంక మండలాలు పురోగతిలో చాలా వెనుకబడ్డాయన్నారు. ప్రస్తుతం జిల్లాలో గోడల(లింటల్) స్థాయిలో( ఎల్ ఎల్ )8,108 ఇల్లు, పైకప్పు స్థాయిలో (ఆర్ ఎల్) 2,148 ఇల్లు , రూఫ్ కాస్టింగ్ (ఆర్ సి) స్థాయిలో 588 ఇల్లు ఉన్నాయన్నారు. వీటిలో ఆర్ ఎల్ స్థాయిలోని ఇల్లు ఆర్ సి స్థాయికి, ఆర్సి స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణం వచ్చే సమావేశం నాటికి ఎట్టి పరిస్థితుల్లోనైనా పూర్తి కావాలన్నారు. మరలా వచ్చే సమావేశం జూన్ నెల 13వ తేదీన నిర్వహిస్తామని ఆ తేదీ నాటికి పనితీరు మార్చుకోక నిర్లక్ష్యంగా ఉంటూ సరైన పురోగతి చూపకపోతే క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు బాధ్యులైన వారిని ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ తో సహా అందరిని సస్పెండ్ చేస్తామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. గృహ నిర్మాణం పై మండల ప్రత్యేక అధికారులు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి సంబంధిత ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లతో పాటు వసతుల కార్యదర్శులు, గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లతో తరచూ సమావేశాలు నిర్వహించి నిర్ణీత లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. రెండు రోజుల్లో సెంట్రింగ్ సామాగ్రి సంఘాలు మేస్త్రీలతో సమావేశం నిర్వహించి గృహ నిర్మాణ పురోగతిని సాధించాలన్నారు. గృహ నిర్మాణంలో పురోగతి చూపని వారి పై ఉదాసీన వైఖరి పనికిరాదని,వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకొనుటకు సంబంధిత దస్త్రాలను పంపించాలన్నారు. గత సమావేశంలో చెప్పినప్పటికీ కొందరు ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో



సమీక్షలు చేయకపోవడం సరైంది కాదని స్పష్టం చేశారు. గృహ నిర్మాణంలో గ్రామ వార్డు సచివాలయాల వసతుల కార్యదర్శుల సేవలను వినియోగించుకోవాలని ఉన్నతాధికారి నుండి స్పష్టమైన ఆదేశాలు వచ్చాయన్నారు. మార్చి 31వ తేదీతో గృహ నిర్మాణం గడువు పూర్తి అయినప్పటికీ భారత ప్రభుత్వం నుండి మరల పొడిగింపు ఉత్తర్వులు వచ్చాయి కాబట్టి ప్రస్తుతం గృహ నిర్మాణం జరుగుతోందని ఆ విషయం లబ్ధిదారులకు తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. అంతేకాకుండా లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం అందజేసేందుకు గత మార్చి 25వ తేదీన ఉత్తర్వులు వచ్చినప్పటికీ ఆ విషయం ఇప్పటివరకు చాలా చోట్ల లబ్ధిదారులకు తెలియజేయకపోవడం సరైనది కాదని ఆ విషయం ఇకనైనా వెంటనే తెలియజేసి లబ్ధిదారులను గృహాలు నిర్మించుకునేందుకు ప్రోత్సహించాలన్నారు. వచ్చే జూన్ ఒకటో తేదీన ప్రభుత్వ సెలవు అయినందున ఈనెల 31వ తేదీ శనివారం పింఛన్లు పంపిణీకి అన్ని ఏర్పాట్లు సజావుగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు సూచించారు ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి వెంకటరావు, టిడ్కో ప్రాజెక్టు డైరెక్టర్ చిన్నోడు, మచిలీపట్నం, పెడన, ఉయ్యూరు మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, గోపాలరావు ,వెంకటేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారులు జెడ్పి డిప్యూటీ సీఈవో ఆనంద కుమారు, డిటిడబ్ల్యుఓ ఫణి ధూర్జటి, మత్స్యశాఖ జేడీ నాగరాజు, పలువురు ఎంపీడీవోలు, గృహ నిర్మాణ సంస్థ డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు యోగా తప్పనిసరి- జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ




**మచిలీపట్నం మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు యోగా కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలని, ఆ దిశగా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతిలో ఉందని, ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు యోగా తప్పనిసరిగా చేయాలన్నారు. ప్రతిరోజు ఉదయమే యోగాతో మన దైనందిన కార్యక్రమాలను సజావుగా చేసుకోవచ్చున్నారు. రాష్ట్రంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. కేవలం ప్రభుత్వం చెప్పిందని వచ్చే జూన్ నెల 21వ తేదీ అంతర్జాతీయ దినోత్సవం రోజుతో ముగించకుండా ఆ తర్వాత కూడా యోగ కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. ఇది ఒక నిరంతర ప్రక్రియగా ప్రతి ఒక్కరూ భావించాలన్నారు. గ్రామాలు, మండలాల్లో ఆమేరకు యోగా ట్రైనర్ల ద్వారా నిరంతరం యోగా శిక్షణ తరగతులు నిర్వహించే విధంగా తగిన ఏర్పాట్లు సంబంధిత అధికారులు చేపట్టాలన్నారు. సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమంలో పేర్ల నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న సాధారణ యాప్ తో పాటు వాట్సప్ ద్వారా కూడా ఎలాంటి సమస్యలు లేకుండా పేర్ల నమోదు కార్యక్రమం చేపట్టేందుకు అవకాశం లభించిందన్నారు. జిల్లాలో 17.39 లక్షల మంది ఉండగా ఇందులో ఇప్పటివరకు 7.59 లక్షల మంది సర్వే పూర్తి అయిందన్నారు. అందులో 3.38 లక్షల మంది యోగ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు .జిల్లాలో 5000 మంది దాకా గ్రామాల స్థాయిలో ట్రైనర్లు నమోదు అయ్యారన్నారు. ఆ ట్రైనర్లు అందరూ యోగ కార్యక్రమాల్లో శిక్షణ పొందేందుకు ముందుకు వచ్చేలా చొరవ చూపాలన్నారు. గ్రామస్థాయిలో యోగ పోటీలు ఈరోజుతో పూర్తవుతున్నాయని సంబంధించిన డేటా వివరాలు చాలా ముఖ్యమని వాటిని సరిగా అప్లోడ్ చేయుట లేదని వాటిని వెంటనే అప్లోడ్ చేయాలన్నారు. ఆ తదుపరి రెండు రోజులపాటు మండల స్థాయిలో యోగా పోటీలు జరగనున్నాయన్నారు. ఆ పోటీలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించేందుకు అందరూ సంసిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి వెంకటరావు, టిడ్కో ప్రాజెక్టు డైరెక్టర్ చిన్నోడు, మచిలీపట్నం, పెడన, ఉయ్యూరు గుడివాడ మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, గోపాలరావు ,వెంకటేశ్వరరావు, మనోహర్, మండల ప్రత్యేక అధికారులు జెడ్పి డిప్యూటీ సీఈవో ఆనంద కుమారు, డిటిడబ్ల్యుఓ ఫణి ధూర్జటి, బీసీ సంక్షేమ అధికారి రమేష్, డి సి ఓ చంద్రశేఖర్, మత్స్యశాఖ జేడీ నాగరాజు, పలువురు ఎంపీడీవోలు, గృహ నిర్మాణ సంస్థ డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# ఎక్సల్ ప్లాంట్ లో అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన విఎంసి ఫైర్ ఆఫీసర్స్





**విజయవాడ పశ్చిమ మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి శుక్రవారం ఉదయం ఎక్సెల్ ప్లాంట్, అజిత్ సింగ్ నగర్ లో అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించారు వి యం సి ఫైర్ సిబ్బంది. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేం దుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా ఆర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా ఎక్సల్ ప్లాంట్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదం జరిగితే ఫైర్ ఎక్సటింగుషేర్ వాడి, మంటలను ఎలా ఆర్పాలి, వంటి విషయాలపై అక్కడున్న సిబ్బంది చే చేయించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ఫైర్ ఆఫీసర్ ఎన్ వెంకటేశ్వరరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎమ్.రాజా, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్ఐసి కి డివో కేకేఎస్ శ్రీనివాస్ సేవలు ప్రశంసనీయం



**విజయవాడ పశ్చిమ, మే 30: (వార్తా ప్రభ ప్రతినిధి)**ఎల్ఐసి కి డెవలప్మెంట్ ఆఫీసర్ కెకెఎస్ శ్రీనివాస్ సేవలు ప్రశంసనీయమని భవానిపురం ఎల్ఐసి బ్రాంచ్ సీనియర్ మేనేజర్ కె. జయరాజు కొనియాడారు. శుక్రవారం ఎల్ఐసి లో గత 36 సంవత్సరాలుగా డెవలప్మెంట్ ఆఫీసర్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన కేకేఎస్ శ్రీనివాస్ ఉద్యోగ విరమణ అభినందన సభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కె. జయరాజ్ మాట్లాడుతూ ఎల్ఐసి అభివృద్ధిలో డివో గా శ్రీనివాస్ చక్కటి కృషి చేశారని అభినందించారు. కస్టమర్లకు ఎల్ఐసి ని చేరువ చేయడంలో ఆయన ముందున్నారని అన్నారు. ఈ సందర్భంగా డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ తన 36 ఏళ్ల ఉద్యోగ జీవితంలో ఎల్ఐసి ఏజెంట్లు, ఎల్ఐసి అధికారులు ఇచ్చిన సహకారం ఎనలేనిదని అన్నారు. అనేకమంది ఎల్ఐసి ఏజెన్సీల ద్వారా తాము చక్కగా జీవనోపాధిని పొందుతూ కస్టమర్లకు అవసరమైన ఆర్థిక ప్రణాళికను ఎల్ఐసి ద్వారా అందిస్తున్నారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా డివో శ్రీనివాస్ ను ఆయన నేతృత్వంలోని ఎల్ఐసి ఏజెంట్లు బంగారపు ఉంగరం తొడిగి, పూలదండలు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భవానిపురం బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ సిహెచ్. కిషోర్ కుమార్, ఇంకా పలువురు బ్రాంచ్ అధికారులు, సిబ్బంది శ్రీనివాస్ కు అభినందనలు తెలియజేశారు.

## ముందు రోజే పెన్షన్ పంపిణీ- ఎంపీడీవో షాలెట్



**సంగం మే 30 (వార్తాప్రభ)** మండలంలోని పింఛన్ లబ్ధిదారులకు ఒకరోజు ముందుగా శనివారమే నగదు పంపిణీ చేస్తామని ఎంపీడీవో షాలెట్ తెలిపారు. సంగం మండలంలోని మొత్తం 13 సచివాలయాల పరిధిలో 6,547 మంది లబ్ధిదారులకు 2 కోట్ల 82 లక్షల 92 వేల 500 రూపాయలు పంపిణీ చేస్తామని ఆమె తెలిపారు. స్పౌస్ కింద మంజూరైన 77 కొత్త పింఛన్ల లబ్ధిదారులకు 3 లక్షల 8 వేల రూపాయలు పంపిణీ చేస్తామని చేస్తామని షాలెట్ తెలిపారు. సచివాలయ సిబ్బంది 31వ తేదీ ఉదయం 7 గంటల నుంచి నగదు పంపిణీ ప్రారంభిస్తారు. లబ్ధిదారులు ఇళ్ల వద్ద అందుబాటులో ఉండాలి అని ఎంపీడీఓ షాలెట్ అన్నారు. శనివారం ఉదయం రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వీర్ల గుడిపాడు గ్రామంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని ఎంపీడీఓ షాలెట్ అన్నారు.

## కే డి సి సి బ్యాంక్ ఛైర్మన్ నెట్టమ్ రఘురామ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన యేదుపాటి



**విజయవాడ పశ్చిమ మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉమ్మడి కృష్ణ జిల్లా కె డి సి సి బ్యాంక్ చైర్మన్ గా నియమితులైన ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టం రఘురామ్ కి ఎన్టీఆర్ జిల్లా మీడియా కో- ఆర్డినిటర్ యేదుపాటి రామయ్య శుభాకాంక్షలు తెలిపారు. జగ్గయ్యపేట లోని రఘురామ్ నివాసంలో శుక్రవారం ఆయన్ని కలిసిన ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య తో పాటుగా ఈ కార్యక్రమంలో పచ్చవ మల్లికార్జున, సందిరెడ్డి నాగేంద్ర, గండ్లపర్తి బ్రహ్మారెడ్డి తదితరులు రఘురామ్ కి అభినందనలు తెలిపారు..

## పక్కా రోడ్డు నిర్మాణం చేపట్టాలని వినతి

**విజయవాడ పశ్చిమ మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హెచ్ బి కాలనీ లోని 350 మరియు 450 ఎస్ ఎఫ్ టి బ్లాకుల వద్ద సీ.సీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని హెచ్ బీ కాలనీ 350 మరియు 450 ఎస్.ఎఫ్.టి ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు,అసోసియేషన్ సలహాదారు ఎస్పీ శేషగిరిరావు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కు వినతి పత్రం అందజేశారు. బ్లాక్ నెంబర్ 13 లో 30 కుటుంబాలు నివసిస్తున్నాయని వాటి మధ్య అంతర్గత రహదారులలో చెట్లు పెరగడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ ప్రాంతంలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కు వినతి పత్రం అందజేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన సమస్యను పరిష్కరిస్తామని ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు . ఈ కార్యక్రమంలో పీ వెంకటేశ్వరరావు, ప్రసాద్, శ్రీనివాస్ , మోజెస్ తదితరులు పాల్గొన్నారు.



